అగ్రనేత
తెలుగు దిన పత్రిక
TELTEL/2015/66279
రంగారెడ్డి | సంపుటి: 09 సంచిక :06 | ఎడిటర్ : ఉప్పుగల్ల సంతోష్ కుమార్ | తేది: మంగళవారం 20-02-2024 | పేజీలు:4 వెల: 2.00

## విద్యార్థులకు గుడ్ న్యూస్..
## మహాశివరాత్రికి మూడు రోజుల సెలవు

హైదరాబాద్,విద్యార్థులకు ఏపీ, తెలంగాణ రాష్ట్రాల ప్రభుత్వాలు గుడ్ న్యూస్ చెప్పాయి. మహాశివరాత్రి సందర్భంగా మూడు రోజులు సెలవులను ప్రకటించాయి. మహాశివరాత్రి మార్చి8వ తేదీన వస్తోంది. అయితే మహాశివరాత్రిని ప్రతీ సంవత్సరం మూడు రోజులు జరుపుకుంటారు. అయితే ప్రభుత్వం ఉద్యోగులకు, విద్యార్థులకు మొదటి రోజు మాత్రమే శివరాత్రి సందర్భంగా హాలిడే ను ప్రకటిస్తాయి. కానీ ఈ సారి మూడు రోజులు వరుస సెలవులను ప్రకటించారు. మార్చి 8 వ తేదీ ఒక్కరోజు సెలవు ప్రకటించినా.. ఆ రోజు శుక్రవారం కావడం.. మరుసటి రోజు సెకండ్ శనివారం, తర్వాత ఆదివారం కావడంతో వరుసగా మూడు రోజులు సెలువులు వచ్చాయి. ఈ మేరకు విద్యాశాఖ మూడు రోజులు సెలవులను మంజూరు చేస్తూ ప్రకటన విడుదల చేసింది. ప్రభుత్వం విడుదల చేసిన క్యాలెండర్‌లో వీటితో పాటు మార్చి నెలలో మరో రెండు రోజులు సెలవులు కూడా రానున్నాయి. మార్చి 25న హెూలీ, మార్చి 29న గుడ్ ఫ్రైడే సందర్భంగా

# కల్కీ ధామ్ ఆలయానికి ప్రధానమైన మోదీ శంకుస్థాపన




కల్కి ధామ్: ఆల'యాల'ను అభివృద్ధి చేస్తున్నాం.. అలాగే నగరాల్లో హైటెక్ మౌళికసదుపాయాల్ని కూడా కల్పిస్తున్నాం. కొత్త ఆలయాలను నిర్మించాం.. కొత్త మెడికల్ కాలేజీలు కూడా కడుతున్నాం. విదేశాల్లో ఉన్న శిల్పాలను తెప్పిస్తున్నాం.. అలాగే విదేశీ పెట్టుబడుల'ను కూడా తెస్తున్నామ'ని ప్రధాని మోదీ అన్నారు. ఇవాళ ఆయన యూపీలో కల్కి ధామ్ ఆలయానికి శంకుస్థాపన చేసి మాట్లాడారు.సంబల్ : ఉత్తరప్రదేశ్‌లోని సంబల్ జిల్లాలో కల్కీ ధామ్(కల్కి ధామ్) ఆలయానికి ఇవాళ ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. ఆచార్య ప్రమోద్ కృష్ణమ్ ఆహ్వానం మేరకు ప్రధాని ఆ కార్యక్రమంలో ఉంటుంది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రమోద్ కృష్ణమ్‌ను కాంగ్రెస్ నుంచి ఆరేళ్ల పాటు వెలి వేసిన విషయం తెలిసిందే. శంకుస్థాపన కార్యక్రమంలో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ కూడా ఉన్నారు.శ్రీ కల్కి ధామ్ నిర్మాన్ ట్రస్టు కల్కి ధామ్ ఆలయాన్ని సృష్టించింది. ఈ ట్రస్టు చైర్మెన్ ప్రమోద్ కృష్ణ. శంకుస్థాపన కార్య క్రమం తర్వాత ప్రధాని మోదీ ప్రసంగించారు. సాధువుల భక్తి, ప్రజల స్ఫూర్తి వల్లే కల్కి ఆలయ నిర్మాణం నాంది పడిందన్నారు. పెద్ద పెద్ద సాధువులు, ఆచార్యుల సమక్షంలో తాను శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొనడం సంతోషంగా ఉంది. భారతీయ విశ్వాసాల'కు కల్కి ధామ్ కేంద్ర బిందువుగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.తమ హయాంలోనే కాశీలోని విశ్వనాథ్ ధామ్ అభివృద్ధి జరిగిందన్నారు. ఉజ్జయినిలో మహాకాల్ ఆల'య అభివృద్ధి కూడా జరిగింద'న్నారు. ఈ కాలంలోనే సోమనాథ్, కేదార్‌నాథ్ దేవలప్మెంట్ జరిగిందన్నారు. అభివృద్ధితో పాటు వారసత్వ మంత్రాన్ని అవలంబిస్తున్నామన్నారు. ఒకవైపు దైవక్షేత్రాలను అభివృద్ధి చేస్తున్నామని, మరో వైపు నగరాల్లో హైటెక్ మౌళికసదుపాయాల్ని కల్పిస్తున్నట్లు ప్రధాని వెల్లడించారు. ఆలయాలను పునర్ నిర్మించడంతో పాటు దేశవ్యాప్తంగా వైద్యశాలలను కూడా కట్టిస్తున్నామన్నారు. విదేశాల్లో మన పూర్వీకుల శిల్పాలను తెప్పిస్తున్నామని, అలాగే విదేశీ పెట్టుబడులు కూడా రికార్డు స్థాయిలో వస్తున్నాయన్నారు.

# మేయర్ పదవికి మనోజ్ రాజీనామా..



చండీగఢ్: చండీగఢ్ మేయర్ ఎన్నికల్లో తాజా ట్విస్ట్. బీజేపీ మేయర్ మనోజ్ సోంకర్ సుప్రీంకోర్టు విచారణకు ఒక రోజు ముందు ఆదివారం రాత్రి రాజీనామా చేశారు. చండీగఢ్ బీజేపీ చీఫ్ జతీందర్ మల్హోత్రా మాట్లాడుతూ, "నైతిక కారణాలతో మేయర్ రాజీనామా చేశారు. ఆప్, కాంగ్రెస్‌లు ఓట్ల ట్యాంపరింగ్‌పై నిరాధారమైన ఆరోపణలు చేస్తూ వాతావరణాన్ని పాడుచేశాయి. ఇప్పుడు, మళ్లీ ఎన్నికలు జరిగినప్పుడు, ఎవరు మెజారిటీ సాధిస్తారో ప్రజలకు తెలుస్తుంది," అని స్పష్టం చేశారు. శనివారం ఢిల్లీలో పార్టీ హైకమాండ్‌తో బీజేపీ సీనియర్ ఆఫీస్ బేరర్ల సమావేశం జరిగిందని, ఆ తర్వాత పార్టీ రాజీనామా చేయాల్సిందిగా సోంకర్‌ను కోరినట్లు ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. విచారణకు కొద్ది రోజుల ముందు, చండీగఢ్ బీజేపీ కూడా బ్యాలెట్ పేపర్లను తారుమారు చేశారనే ఆరోపణలపై నిప్పులు చెరిగిన ప్రిసైడింగ్ అధికారి అనిల్ మసీహ్‌ను మైనారిటీ సెల్ నుండి తొలగించింది. కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ జనవరి 30న జరిగిన మేయర్ ఎన్నికలో ఫౌల్ ప్లే ఆరోపిస్తూ సోంకర్‌ను తొలగించాలని కోరాయి. మసీహ్ బ్యాలెట్ పత్రాలపై రాసి ఎనిమిది ఓట్లు చెల్లకుండా చేయడంతో సోంకర్ గెలిచారని ప్రతిపక్షాలు ఆరోపించాయి. మసీహ్ చండీగఢ్ బీజేపీ మైనారిటీ విభాగానికి ప్రధాన కార్యదర్శిగా ఉన్నారు. ఆయన సోమవారం సుప్రీంకోర్టు ముందు హాజరుకావాల్సి ఉంది. జనవరి 18న, వాస్తవానికి ఎన్నికలు జరగాల్సి ఉండగా, మసీహ్ అస్వస్థతకు గురయ్యారు, దీంతో ఎన్నికలు జనవరి 30కి వాయిదా పడ్డాయి. ఓటమి తర్వాత, కాంగ్రెస్-ఆప్ కలయిక పంజాబ్, హర్యానా హైకోర్టును ఆశ్రయించింది, ఫలితాలను రద్దు చేయాలని.. చండీగఢ్ మేయర్ ఎన్నికలను మళ్లీ నిర్వహించాలని కోరింది. చండీగఢ్ మేయర్ ఎన్నికల సమయంలో జరిగింది "ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం" అని సుప్రీం కోర్టు తరువాత వ్యాఖ్యానించింది. "ప్రజాస్వామ్యాన్ని ఇలా హత్య చేయడాన్ని మేము అనుమతించము" అని పేర్కొంది. భారత ప్రధాన న్యాయమూర్తి డి వై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం తదుపరి విచారణ తేదీ ఫిబ్రవరి 19న హాజరు కావాలని ప్రిసైడింగ్ అధికారిని కోరింది.

# ఆడబిడ్డల హక్కులను తుంగలో తొక్కుతున్న కాంగ్రెస్



హైదరాబాద్: ఆడబిడ్డల హక్కులను కాంగ్రెస్ పార్టీ తుంగలో తొక్కుతున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత ఇందిరమ్మ రాజ్యంగా చెబుతూ కొత్త ప్రభుత్వంలో ఆడబిడ్డలకు తీరని అన్యాయం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రిజర్వేషన్ల స్ఫూర్తిని పక్కనబెడుతూ సీఎం రేవంత్ రెడ్డి మహిళలకు సమాంతర రిజర్వేషన్లు అంటూ కొత్త జీవో తీసుకురావడాన్ని తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వ వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు అన్యాయం జరుగుతుందని నిర్ణయం. ఈ అంశంపై జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వైఖరి చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు యూపీఏ చైర్‌పర్సన్ సోనియా గాంధీ, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు ఆమె లేఖ రాశారు.'గత ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన గ్యారెంటీలను తెలంగాణ ప్రజలు, ముఖ్యంగా విద్యార్థులు నమ్మి మీ పార్టీకి పెద్ద ఎత్తున ఓట్లు వేసి ప్రభుత్వంలోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించారు. ఆ నాడు తెలంగాణ విద్యార్థుల చావులతో సహా అనేక అంశాలను అనవసరంగా రాజకీయం చేసి.. విద్యార్థుల్లో భయాందోళనలను కల్పించి ఓట్లు కూడగట్టుకోవడంలో కాంగ్రెస్ పార్టీ ఓ ప్రత్యేక శైలిని అవలంభించింది. అధికారంలోకి రాగానే ఎన్నో ఉద్యమాలు, పోరాటాల ఫలితంగా ఆడబిడ్డల హక్కులను తుంగలో తొక్కుతోంది.1996లో అనేక పోరాటాల ఫలితంగా మహిళలకు ఉపాధి అవకాశాల్లో 33.3 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జీవో నంబర్ 41, 56 జారీ అయ్యాయి. దీనికి 1992లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఇందిరా సాహ్ని తీర్పు కూడా ఎంతో తోడ్పాటునిచ్చింది. ఆ తర్వాత రాజ్యాంగబద్ధంగా మహిళలకు రోస్టర్ పాయింట్లతో కూడిన హారిజాంటల్ రిజర్వేషన్లు కల్పించారు. మన దేశంలో సామాజిక రిజర్వేషన్లు ఎలా అయితే ఉన్నాయో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కచ్చితంగా అమలు చేసే పద్ధతి నడుస్తోంది. మహిళలకు అవకాశాలు లేక, విద్యా ప్రమాణాలు అందుకోలేక కొన్నేండ్లపాటు కోల్పోయిన క్యారీ ఫార్వర్డ్ అవుతూ వస్తోంది. ఇన్నేళ్ల నుంచి సాగుతున్న ఈ పద్ధతిని ఇటీవల రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు పరిగణలోకి తీసుకొని తెలంగాణలో మీ గ్యారెంటీతో ఏర్పడిన కాంగ్రెస్ మహిళల హక్కులను కాలరాస్తూ జీవో 41, 56లను రద్దు చేస్తూ ఈ నెల 10న కొత్తగా జీవో 3ను తీసుకువచ్చింది. రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును అమలు చేయడానికి తెలంగాణ హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.. తాము మహిళల హక్కులను హరించబోమని 2023 జనవరిలో కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ హైకోర్టులో కౌంటర్ దాఖలు చేసింది. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే ఎవరితో సంప్రదింపులు జరపకుండా మహిళల హక్కులకు భంగం కలిగిస్తూ ఈ నెల 6న రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టులో పిటిషన్‌ను ఉపసంహరించుకుంది. మహిళల హక్కులను సంపూర్ణంగా, శాశ్వతంగా హరిస్తూ రోస్టర్ పాయింట్లు లేకుండా హారిజాంటల్ పద్ధతిలో రిజర్వేషన్లను కల్పించడానికి జీవో 3ను ప్రభుత్వం జారీ చేసింది. ఇది మహిళల ఉద్యోగావకాశాలకు శరాఘాతంగా నిలవనుంది. ఉదాహరణకు ఈ ఏడాది దాదాపు 2 లక్షల 50 మంది ఇప్పటికే టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో నమోదు చేసుకున్నారు. వారిలో లక్ష మంది ఆడబిడ్డలు ఉన్నారు. ఈ ఏడాది 2 లక్షల కొలువులు ఇస్తామని ప్రభుత్వం చెబుతోంది. అంటే 3.3 శాతం రిజర్వేషన్ల ప్రకారం కనీసం 66 వేల మంది ఆడబిడ్డలకు ఉద్యోగాలు కచ్చితంగా రావాలి. అదనంగా ఎక్కువ మంది మహిళలకు ఉద్యోగాలు లభించాలి. అదే ఈ రిజర్వేషన్ల స్ఫూర్తి. దీనిని పక్కనబెడుతూ సీఎం రేవంత్ జీవో తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్న రెడ్డి. ప్రభుత్వ నిర్ణయం వల్ల ఓబీసీ, ఎస్సీ, ఎస్టీ మహిళలకు తీరని అన్యాయం జరుగుతుంది. ఒక ఆడబిడ్డగా, ఆడబిడ్డల హక్కుల కోసం మాట్లాడే వ్యక్తిగా తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం పట్ల ఆందోళన వ్యక్తం చేస్తున్నాను ఈ అంశంపై జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ వైఖరి చెప్పాలి. సుప్రీంకోర్టు తీర్పును పాటించబోమంటూ బీహార్, కర్ణాటక రాష్ట్రాలు జీవోలు జారీ చేశాయి. కానీ తెలంగాణలో మాత్రం మీ గ్యారెంటీతో ఇందిరమ్మ రాజ్యంగా చెబుతూ కొత్త ప్రభుత్వంలో ఇంటి ఆడబిడ్డలకు తీరని అన్యాయం జరుగుతోంది. ఈ విషయంలో జోక్యం చేసుకోని ఆ జీవోను తక్షణమే వెనక్కి తీసుకునేలా ముఖ్యమంత్రికి ఆదేశాలు జారీ చేయాలి' అని విజ్ఞప్తి చేశారు.

# హైదరాబాద్,మేడారం మహా జాతరకు ఆర్టీసీ సిద్ధం




హైదరాబాద్, ఆరువేలకుపైగా బస్సులు నడిపేందుకు టీఎస్ఆర్టీసీ సమాయత్తం... మహిళల కోసమే ప్రత్యేక బస్సులు మేడారం మహా జాతరకు TSRTC సమాయత్తమవుతోంది. గత జాతరలో మూడున్నర వేల బస్సులు నడిపిన సంస్థ... ఈసారి మహిళల కోసమే..ప్రత్యేకంగా..ఆరువేలకు పైగా బస్సులు నడిపేందుకు సిద్ధమైంది. ఈ బస్సులను ఫిబ్రవరి 25 వరకు నడిపేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. మహాజాతరకు దాదాపు 30 లక్షల మేర ప్రయాణీకులు ఆర్టీసీని వినియోగించుకుంటారని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈనెల 21 నుంచి 24 వరకు రైల్వే శాఖ ప్రత్యేక సర్వీసులను అందుబాటులోకి తెస్తోంది. ములుగు జిల్లా మేడారం మహాజాతరకు భక్తుల తాకిడి పెరుగుతోంది. తల్లుల సన్నిధికి వచ్చి.. రాష్ట్రం నుంచే కాక AP, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ నుంచి వచ్చి భక్తులు దర్శనాలు చేసుకుంటున్నారు. వనదేవతలకు మొక్కులు చెల్లించుకుని బంగారాన్ని కానుకగా సమర్పించుకుంటున్నారు. మేడారం జాతర దృష్ట్యా %=జ% ప్రత్యేక బస్సులు నడుపుతోంది. రాష్ట్రవ్యాప్తంగా 51 పాయింట్ల నుంచి ..ఉమ్మడి వరంగల్ జిల్లాలో 18 బస్టాండ్ల ద్వారా ప్రత్యేక బస్సులు నడుస్తున్నాయి. ఈ ప్రత్యేక బస్సులను ఉమ్మడి వరంగల్, కరీంనగర్, ఖమ్మం, ఆదిలాబాద్, నిజామాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు..ఇతర రాష్ట్రాల నుంచి బస్సులను నడిపేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేశారు. గత జాతరకు లక్షా యాభై వేలకుపైగా భక్తులను చేరవేసిన రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ..మహాలక్ష్మి ఉచిత బస్సు ప్రయాణం వల్ల దాదాపు 30 లక్షల మంది ప్రయాణిస్తారని అంచనా వేస్తోంది. ఇప్పటికే మహిళలు..ఆర్టీసీ బస్సుల్లో అధిక సంఖ్యలో మేడారానికి తరలివస్తున్నారు. మేడారం సమ్మక్క, సారలమ్మ ఆలయ పరిసరాలు జనసంద్రంగా మారుతున్నాయి. ప్రభుత్వం మేడారానికి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం పట్ల అతివలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు . బస్ పార్కింగ్, అధికారులకు వసతి, తాగునీటి సౌకర్యం, క్యాంటిన్, మరుగుదొడ్లను మేడారంలో ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ క్రమబద్ధీకరణ కోసం కమాండ్ కంట్రోల్ రూం, కార్మికులకు 160 రెస్ట్ రూంలు నిర్మించారు. బస్సులు మెరాయించినపుడు వాటిని బాగు చేయడం కోసం 12 రిలీఫ్ వ్యాన్లు, 2 క్రేన్లను సిద్ధం చేశారు . 15 వేలకు పైగా అధికారులు సిబ్బంది జాతర విధుల్లో పాల్గొంటారని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ శ్రీలత చెప్పారు. భక్తుల రద్దీ దృష్ట్యా దక్షిణ మధ్య రైల్వే 30 జనసాధారణ్ రైలు సర్వీసులను అందుబాటులోకి తెస్తోంది. ఈ రైళ్లు..సికింద్రాబాద్, ఖమ్మం, నిజామాబాద్, ఆదిలాబాద్, సిర్పూర్ కాగజ్‌నగర్ ప్రాంతాల నుంచి వరంగల్ రైల్వే స్టేషన్ వరకు నడుస్తాయి. పూర్తిగా జనరల్ బోగిలతోనే రైళ్లు నడుస్తాయని అధికారులు వెల్లడించారు.

# జగన్ చంద్రబాబులకు అందుకే భయం...



అమరావతి,ప్రత్యేక హెూదా సహా ఏపీకి విభజన చట్టంలో ఏ ఒక్క హామీని సాధించలేకపోయ గారు. ఏపీలో రెండు ప్రభుత్వాలు ఇద్దరు ముఖ్యమంత్రులు అయినా కూడా ఏపీకి న్యాయం జరగడం లేదు. ఇదే మాజీ ఎంపీ ఉండవల్లి అరుణ్ కుమార్ ఆవేదన. గత అయిదేళ్ళూ ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు బీజేపీతో పొత్తు ఉండి కూడా కేంద్రాన్ని నిలదీయలేకపోయారు. ప్రత్యేక హెూదా సహా ఏపీకి విభజన చట్టంలో ఏ ఒక్క హామీని సాధించలేకపోయారు. . ఇపుడు జగన్ కూడా అదే చేశారు ఆయన నిందించారు. అయిదేళ్ళు సీఎంగా ఉన్న జగన్ విభజన చట్టాన్ని అమలు చేయమని ఎందుకు కోరడంలేదు అని ఆయన ప్రశ్నించారు. ఎందుకు భయపడకుండా నిలదీశారు. నాడు చంద్రబాబు నేడు జగన్ ఇద్దరూ కేసుల భయంతోనే భయపడకుండా జనాలు అనుకుంటున్నారని అన్నారు. కేసులు ఈ దేశంలో ఎవరి మీద లేవని ఆయన ప్రశ్నించారు. నిజాయతీపరుడిని అని చెప్పుకుంటున్న కేజ్రీవాల్ మీదనే కేసులు ఉన్నాయని అన్నారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలను ప్రైవేటు కి ధీటుగా మార్చిన ఆప్ మంత్రి సిసోడియాను ఏడాదికి పైగా జైలులో ఉంచారని ఆయన గుర్తు చేశారు. కేసులకు భయపడడం అన్నది తప్పు అని అన్నారు. జైలుకు వెళ్ళిన ప్రతీవారూ గెలుస్తూనే ఉన్నారని జగన్ నుంచి రేవంత్ రెడ్డి వరకూ అందరూ సీఎంలు అయ్యారు అని ఆయన చెప్పుకొచ్చారు. చంద్రబాబు కూడా ఇపుడు జైలుకు వెళ్లారు. ఆయన కూడా గెలుస్తారు అని అంటున్నారు అని ఉండవల్లి ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. రెండు రోజుల్లో పెద్ద గుడ్ న్యూస్ కేసులకు భయపడడం అన్నది దండుగ అని ఆయన చెప్పారు. జైలుకు వెళ్ళినా అధికారం దక్కుతోంది అన్నది రుజువు అయినపుడు నిలదీసి రాష్ట్రానికి న్యాయం చేయడానికే నేతలు నిలబడాలని ఆయన సూచించారు. ప్రజలు అవినీతిపరులను భరిస్తారు కానీ పిరికివారిని కానే కాదని ఆయన అన్నారు. అవినీతిలో తక్కువ అవినీతిపరుడుని ఎంచుకుని ఓటేస్తారు కానీ ఎన్నికలను మానేయలేరు అని ఆయన అన్నారు. అందుకే నోటాకు ఓట్లు పడడం లేదని ఆయన గుర్తించారు. బజారులో టమాటలు పుచ్చిపోయినవి ఉంటే తక్కువ పుచ్చిపోయినవి ఎంచేస్తామని అలాగే రాజకీయాలలో కూడా తక్కువ అవినీతికే ప్రజలు ఎంచుకుని ఓటేస్తున్నారు అని ఉండవల్లి తనదైన మార్క్ విశ్లేషణ వినిపించారు. అయినా సరే ప్రజలు పిరికి వారిని మాత్రం ఎప్పటికీ ఎన్నుకోరని అన్నారు. ఏపీని అన్యాయం చేశారని అంటున్న నాయకులు ఢిల్లీలోని కేంద్రాన్ని ఎందుకు నిలదీయరని ఆయన ప్రశ్నించారు. తలుపులు అన్నీ మూసేసి దారుణంగా విభజన చేశారు, ఇక విభజన చట్టం కూడా లోపభూయిష్టంగా ఉందని ఆయన తెలిపారు. అలాంటి చట్టాన్ని కూడా కేంద్రం అమలు చేయడంలేదని, పోనీ దానిని అయినా అమలు చేయండి అని కేంద్రాన్ని అడిగేందుకు ఏపీలో అధికార ప్రతిపక్ష పార్టీల అధినేతలు సిద్ధంగా లేకపోవడం దారుణమని ఉండవల్లి అన్నారు. మొత్తానికి బాబు జగన్ ఇద్దరూ పిరికి నేతలుగా జనాలు అని ఉండవల్లి తేల్చేశారు.

# దోచుకోవడం..దాచుకోవడమే జగన్ పని




అమరావతి,టీడీపీ-జనసేన మధ్య చిచ్చుకు వైసీపీ శ్రేణుల యత్నం... అప్రమత్తంగా ఉండాలన్న లోకేశ్ కొండలు, క్వారీలు, పోర్టులు సహా దోచుకునేందుకు అవకాశం ఉన్న వేటినీ..... వైసీపీ నేతలు వదలడం లేదని... తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ విమర్శించారు. దోచుకోవడం, దాచుకోవడమే జగన్ పని అని ఆరోపించారు. విశాఖ తూర్పు, పశ్చిమ, దక్షిణ నియోజకవర్గాల శంఖారావం సభల్లో పాల్గొన్న ఆయన 2 నెలల్లో జగన్ అహంకారానికి, ప్రజల ఆత్మగౌరవానికి మధ్య యుద్ధం జరగబోతోందన్నారు. తెలుగుదేశం- జనసేన మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ పేటీఎం బ్యాచ్ యత్నిస్తోందన్న లోకేశ్ ... పసుపు సైన్యం, జనసైనికులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వచ్చే రెండు నెలలుచాలా కీలకమని, ఇరుపార్టీల కార్యకర్తలు కలిసికట్టుగా పోరాడి.... ప్రజా ప్రభుత్వ ఏర్పాటుకు కృషి చేయాలని కోరారు.తెలుగుదేశం హాయంలో ఎన్నో కంపెనీలను విశాఖకు తీసుకొస్తే వైసీపీ ప్రభుత్వం వాటిని తరిమేసిందని.. ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము అధికారంలోకి వచ్చాక హైదరాబాద్ కు ధీటుగా విశాఖను అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. సిద్ధం సభలో ఏబీఎన్ ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్ శ్రీకృష్ణపై వైసీపీ అల్లరి మూకల దాడిని టీడీపీ జాతీయప్రధానకార్యదర్శి నారాలోకేష్ తీవ్రంగా ఖండించారు. సిద్ధం సభ ఫోటోలు తీయడం నిషిద్ధమా, నేరమా అని నిలదీశారు. ఇది మీడియాపై జగన్ చేసిన ఫ్యాక్షన్ దాడి అని మండిపడ్డారు. ఆంధ్రజ్యోతి ఫోటోగ్రాఫర్ పై దాడి చేయించడం తగదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఒక పత్రిక, ఛానెల్ యజమాని అయిన జగన్ ఇటువంటి దాడులు ప్రోత్సహించడం, తన సంస్థల్లో పనిచేసే వారందరినీ రిస్క్ లో పెట్టడమేనని దుయ్యబట్టారు. వైసీపీ మునిగిపోయే పడవ అని ఆ పార్టీ నేతలూ తెలుసుకున్నారని అందుకే పిలిచి సీటు ఇస్తామన్నా దణ్ణం పెట్టి పారిపోతున్నారని తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ విమర్శించారు. ఓటమి భయం పట్టుకునే జగన్ ఇష్టానుసారం అభ్యర్థులను మార్చుతున్నారన్నారు. బీసీలు, ఎస్సీలకు అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. తెలుగుదేశం అధికారంలోకి వస్తే సంక్షేమ పథకాలు ఎత్తివేస్తామని జగన్ అసత్య ప్రచారం చేస్తున్నారని... ఇప్పుడు ఇచ్చే వాటికన్నా రెట్టింపు సంక్షేమ పథకాలు అందిస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. ఉత్తరాంధ్రలో శంఖారావం యాత్రలో పాల్గొన్న అయన... ఎస్.కోట, పెందుర్తి సభల్లో పాల్గొన్నారు. తెలుగుదేశం తీసుకొచ్చిన సూపర్ సిక్స్ మేనిఫెస్టో చూసి జగన్ భయపడిపోతున్నారని... అందుకే అసత్యాలు ప్రచారం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సొంతపార్టీ ఎమ్మెల్యేలే నమ్మకపోవడంతో జగన్‌కు ఏం పాలుపోవడం లేదన్నారు.

### ధర్మపురి ఎమ్మెల్యే కారు బోల్తా..తృటిలో తప్పిన ప్రమాదం

హైదరాబాద్,ధర్మపురి ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు తృటిలో ప్రమాదం తప్పింది. అయన ప్రయాణిస్తున్న కారు అదుపుతప్పి బోల్తా కొట్టింది. ఈ ప్రమాదంలో ఎమ్మెల్యేకు తీవ్ర గాయాలతో బయట పడ్డారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం అంబారిపేట వద్ద ఆయన ప్రయాణిస్తున్న కారు బోల్తాపడింది. దీంతో ఆయన తీవ్రంగా గాయపడ్డారు. ఎదురుగా వస్తున్న లారీని తప్పించే క్రమంలో ఆయన కారు అదుపుతప్పి బోల్తా పడినట్లు పోలీసులు తెలిపారు. ప్రమాద సమయంలో లక్ష్మణ్ కారులోనే ఉన్నారని, ఆయనతోపాటు ఇతరులకు గాయాలయ్యాయయని చెప్పారు. గాయపడినవారిని చికిత్స నిమిత్తం కరీంనగర్ దవాఖానకు తరలించామని వెల్లడించారు. హైదరాబాద్ నుంచి ధర్మపురి వెళ్తుండగా ప్రమాదం జరిగిందని తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## సంపాదకీయం

మంగళవారం 20-02-2024

# కరిగిపోతున్న యువతరం విదేశీ కలలు!

అమెరికా, కెనడా, బ్రిటన్ వంటి దేశాల్లో చోటుచేసుకుంటున్న పరిణామాలు, నూతన విధానాలు భారతీయ విద్యార్థులకు ప్రతికూలంగా మారుతున్నాయి. బోధనా రుసుములతోపాటు ఇతర ఫీజులు ఇబ్బడిముబ్బడిగా పెరటంతో పాటు ..భారతీయుల పట్ల పెరుగుతున్న వివక్ష కూడా ఇందుకు కారణాలే. ముఖ్యంగా అమెరిక, కెనడాల్లో భారతీయులపై దాడులు పెరిగాయి. ఇటీవల నెలరోజుల వ్యవధిలోనే అమెరికాలో ఏడుగురు భారతీయులు దుర్మరణం పాలవడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఇక, 2018 నుంచి 403 భారతీయ విద్యార్థులు విదేశాల్లో చనిపోగా.. 91 మరణాలు కెనడాలోనే సంభవించాయి. అయినప్పటికీ 2024లో 18లక్షల మంది భారతీయ విద్యార్థులు చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్తారని అంచనా. వీరిలో అత్యధికుల గమ్యస్థానాలు కెనడా, అమెరికాలే. ఇటీవల అమెరికా టెక్ సంస్థల్లో ఉద్యోగావకాశాలు అడుగంటిపోయాయి. జీత భత్యాలు మునుపటి మాదిరిగా లేవు. డాలర్ కలలతో అమెరికాకు రావద్దని అక్కడి మన భారతీయులు సలహా ఇస్తున్నారు. అయినా సరే, అమెరికాకు వెళ్లటం ఆగడంలేదు. 2022–23లో 2,68,932 మంది భారతీయులు చదువుల కోసం అమెరికా వెళ్ళారని ఓపెన్ డోర్స్–2023 నివేదిక వెల్లడించింది. ఈ సంఖ్య అంతకుముందు సంవత్సరంకన్నా 36శాతం ఎక్కువ. అమెరికాలో సుమారు 10లక్షల మంది విదేశీ విద్యార్థులు ఉంటే, వారిలో 25శాతం భారతీయులే. 2022 చివరి నాటికి కెనడాలోని మొత్తం విదేశీ విద్యార్థుల్లో 40శాతం ఇండియన్లు ఉండగా, వారిలో 45శాతం పంజాబీ విద్యార్థులే. అయితే, 2023లో కెనడాకు వెళ్ళే భారతీయ విద్యార్థుల సంఖ్య గణనీయంగా తగ్గిపోయింది. 2024లో ఈ తగ్గుదల 41శాతం వరకు ఉండవచ్చని అంచనా. ఆర్థిక, రాజకీయ కారణాలే ఇందుకు ప్రధానంగా దారితీస్తున్నట్లు విశ్లేషిస్తున్నారు. ఖలిస్థానీ తీవ్రవాది నిజ్జర్ హత్యతో ఇండియా–కెనడా సంబంధాలు ఒత్తిడికి గురయ్యాయి. భారత్ డిమాండ్‌తో చాలామంది కెనడా దౌత్య సిబ్బంది స్వదేశానికి తిరిగి వెళ్ళిపోయారు. దాంతో కెనడాకు వెళ్ళగోరే విద్యార్థులు, ఇతరుల వీసాలను పరిశీలించి పరిష్కరించే సిబ్బంది తగ్గిపోయారు. మరోవైపు ద్రవ్యోల్బణం వల్ల కెనడాలో బోధనా రుసుములు, ప్రయాణ ఖర్చులు బాగా పెరిగాయి. ఇళ్ల అద్దెలు, నిత్యావసర సరకులు, వైద్యసేవలు ఖరీదైపోయాయి. ఉద్యోగాల కొరతా పీడిస్తోంది. కెనడాలో దాదాపు 3,48,000 ఇళ్ల కొరత ఉందని అక్కడి ప్రభుత్వమే వెల్లడించింది. కెనడాలో చదవాలనుకొనే విద్యార్థులు జీవన వ్యయం కోసం బ్యాంకు ఖాతాలో జమచేయాల్సిన ధనాన్ని కెనడా సర్కారు ఆరు లక్షల రూపాయల నుంచి రూ.12లక్షలకు పెంచింది. ఇంత డబ్బు పోసినా అక్కడి కాలేజీలు, యూనివర్సిటీల్లో మౌలిక వసతులు సరిగ్గా లేవని విద్యార్థులు వాపోతున్నారు. అంతర్జాతీయ విద్యార్థుల ప్రవాహాన్ని సొమ్ము చేసుకోవడానికి కెనడాలో ప్రైవేటు విశ్వవిద్యాలయాలు పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చాయి. కొన్నింటిని కేవలం భారతీయుల కోసమే ప్రారంభించారంటే అతిశయోక్తి కాదు! చాలా విద్యాసంస్థలకు సరైన భవనాలు, తరగతి గదులు లేవు. దాంతో కెనడా వచ్చిన విద్యార్థులకు ఆన్‌లైన్, సినీప్లెక్స్‌లలో తరగతులు నిర్వహిస్తున్నారు. ఈమాత్రం దానికి కెనడా వెళ్ళాలా అని తల్లిదండ్రులు వాపోతున్నారు. జీవన ఖర్చుల కోసం తమ పిల్లలు రోజూ గంటల తరబడి పాక్షిక ఉద్యోగాలు, దూరాభారాలకు ప్రయాణాలు చేయాల్సి వస్తోందని... దాంతో వారికి చదువుకోవడానికి తగిన సమయం ఉండటం లేదని మధనపడుతున్నారు. ఎంతో కష్టపడి చదివినా కెనడాలో సరైన ఉద్యోగాలు దొరకడంలేదని విద్యార్థులు బాధపడుతున్నారు. కెనడాలో శాశ్వత నివాస హోదా పొందినవారు సైతం ఆ దేశాన్ని వదిలి వెళ్ళిపోతున్నట్లు పలు నివేదికలు చెబుతున్నాయి. 1982–2017 మధ్య కెనడాకు వలస వచ్చినవారిలో 17.5శాతం దేశాన్ని విడిచి వెళ్ళిపోయారని ప్రభుత్వ సంస్థ 'స్టాటిస్టిక్స్ కెనడా' వెల్లడించింది. ఇక అమెరికా తరువాత భారతీయులను అధికంగా ఆకర్షించే దేశం బ్రిటన్‌లో కూడా పరిస్థితి విదేశీ విద్యార్థులకు ఏమాత్రం అనుకూలంగా లేదు. దాంతో యూకేకు వెళ్లటానికి భారతీయులు ప్రస్తుతం ఆసక్తి కనబర్చటం లేదు. విశ్వవిద్యాలయాలు, కళాశాలల అడ్మిషన్స్ సర్వీస్ (యూసీఏఎస్) తాజాగా విడుదల చేసిన గణాంకాల్లో ఈ విషయం వెల్లడైంది. బ్రిటన్‌కు ఉన్నత చదువుల కోసం వచ్చే అంతర్జాతీయ విద్యార్థుల సంఖ్య 0.7 శాతం పెరిగినా.. కేవలం ఇండియా, నైజీరియా నుంచి వెళ్లే విద్యార్థుల సంఖ్య మాత్రం తగ్గుముఖం పట్టిందని ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. త ఏడాదితో పోలిస్తే భారత్ నుంచి వచ్చే దరఖాస్తుల్లో 4 శాతం తగ్గుముఖం కనిపించింది. నైజీరియా నుంచి వచ్చే దరఖాస్తుల్లో 46 శాతం తగ్గుదల నమోదైంది. పోస్ట్ స్టడీ వర్క్ వీసాపై ఆంక్షలు, విద్యార్థులు తమ వెంట కుటుంబసభ్యులను తీసుకురావడంపై ప్రభుత్వ ం నియంత్రణ విధించడమే ఇందుకు కారణంగా తెలుస్తోంది. మారిన పరిస్థితుల నేపథ్యంలో భారతీయ విద్యార్థులు విదేశాలకు వెళ్లి స్థిరపడాలనే ఆలోచనలను పునః ఆలోచించుకోవాల్సిన అవసరం ఇప్పుడు ఎంతైనా ఉంది.

# ఎలక్టోరల్ బాండ్ల రద్దు సరే..తరువాత ఏమిటి?




న్యూఢిల్లీ,ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, వాటి జారీని తక్షణం నిలిపివేయాలని బ్యాంకులను ఆదేశిస్తూ దేశ సర్వోన్నత న్యాయస్థానం వెలువరించిన తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఇది ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేసే తీర్పు. గత పాతికేళ్లలో సుప్రీం కోర్టు ఇంత సంచలానాత్మక , న్యాయమూర్తులు ఏకగ్రీవంగ ఇచ్చన తీర్పు బహుశా ఇదే కావచ్చు. ఎన్నికల ముందు వచ్చిన ఈ తీర్పు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి, భారతీయ జనతాపార్టీని తీవ్ర నిరాశపరిచేది అని చెప్పవచ్చు. అయితే కోర్టులు తీర్పులు ఇచ్చినంత మాత్రాన ప్రభుత్వాలు తాము చేసేది చేయకుండా ఉంటాయా? అదే ఇప్పుడు భారత రాజకీయాలలో ఆసక్తిని రేపుతోంది. మరోవైపు, సుప్రీంకోర్టు తీర్పును వచ్చే ఎన్నికలకు విపక్షాలు ప్రధాన అస్త్రంగా వాడుకునే అవకాశం ఉంది. అయితే అధికార బీజేపీ ప్రభావితం చేస్తున్న జాతీయ మీడియా సుప్రీం తీర్పుకు పెద్దగా ప్రచారం కల్పించటం లేదు. ఇది సహజం. అయితే దీనిని ప్రజలలోకి తీసుకువెళ్లేందుకు ప్రతిపక్షాలు సోషల్ మీడియాను ఇతర మార్గలను అన్వేషించవచ్చు. ఇక తిరిగి సుప్రీం కోర్టు తీర్పు విషయానికొస్తే.. కార్పొరేట్లకు దోచిపెట్టి అందుకు ప్రతిఫలంగా వారి నుంచి భారీగా నిధులు సమకూర్చుకొని రాజకీయాలను శాసించాలనుకున్న బిజెపికి ఈ తీర్పుతో కొంతైనా అడ్డుకట్ట పడుతుంది. రాజ్యాంగం, ప్రజాస్వామ్యం, నిష్కళంక, పారదర్శక రాజకీయాలు కోరుకునే ప్రతి ఒక్కరూ ఈ తీర్పును స్వాగతిస్తున్నారు. పాలక పార్టీ, కార్పొరేట్ల నడుమ 'నీకిది నాకిది' తరహాలో క్విడ్‌ప్రోకోకు ఎలక్టోరల్ బాండ్ల స్కీం దారి తీస్తుందన్నవారి ఆందోళనలను, వాదనలను సుప్రీం సమర్థించింది. రాజకీయ పార్టీలకు నిధులు సమకూర్చేందుకు తీసుకొచ్చిన ఎన్నికల బాండ్లు చెల్లుబాటు కావని స్పష్టం చేసింది. ఎటువంటి వివరాలూ తెలియని ఎన్నికల బాండ్లను స్వీకరించడమంటే సమాచార హక్కు చట్టాన్ని ఉల్లంఘించడమేనంది. నల్లధనాన్ని అరికట్టేందుకు, పారదర్శకత కోసం ఈ స్కీం తెచ్చామన్న బిజెపి ప్రభుత్వ కుతర్కాన్ని తోసిపారేసింది. రాజకీయ పార్టీలకు రహస్యంగా అపరిమిత విరాళాలకు అనుమతిస్తూ కంపెనీల చట్టంలో చేసిన సవరణ ఏకపక్షమనీ తప్పుబట్టింది. బాండ్ల ద్వారా సేకరించే విరాళాల వివరాలను బహిర్గతం చేయాల్సిందేనని సుప్రీం నొక్కి వక్కాణించింది. ఇప్పటి వరకు జారీ చేసిన బాండ్ల వివరాలను స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బిఐ) మార్చి 6 లోగా కేంద్ర ఎన్నికల సంఘానికి సమర్పించాలని, ఆ వివరాలను 13 లోగా వెబ్‌సైట్‌లో ఇ.సి ప్రచురించాలని న్యాయస్థానం ఆదేశించింది.ఆర్‌టిఐ, ఐ.టి చట్టాలకు విరుద్ధంగా, కంపెనీల చట్టంలో ఏకపక్ష సవరణలతో ఎన్నికల బాండ్ల పథకాన్ని మోడీ సర్కారు ఎందుకు తీసుకొచ్చిందో ఈ కాలంలో బిజెపి జేబులోకి చేరిన అజ్ఞాత కార్పొరేట్ల విరాళాల వరదే చెబుతుంది. 2018 జనవరి నుంచి స్కీంను అమల్లోకి తెచ్చారు. ఎన్నికల బాండ్ అంటే ఒక విధంగా ప్రాంసరీ నోటు వంటిది. నిర్దిష్ట సమయాల్లో వాటిని బ్యాంకులు జారీ చేస్తాయి. బాండ్లను వ్యక్తులు, కంపెనీలు కొనుగోలు చేసి తమకు నచ్చిన రాజకీయపార్టీలకు విరాళంగా అందిస్తాయి. వాటిని పార్టీలు నగదుగా మార్చుకొని ఎన్నికలకు, పార్టీ కార్యకలాపాలకు ఉపయోగపెట్టుకుంటాయి. అయితే ఎవరు విరాళాలిచ్చారో బహిర్గతపర్చనవసరం లేదు. 2017–18 నుంచి 2022–23 వరకు దాదాపు 30 తడవల్లో 28 వేల బాండ్లను ఎస్‌బిఐ జారీ చేసింది. వాటి విలువ రూ.16,500 కోట్లకు పైమాటే. వాటిలో రూ.6,500 కోట్లు బిజెపి గల్లాపె÷–టలో పడ్డాయి. 2018–19, 2019–20 లలో 70–80 శాతం విరాళాలు బిజెపి ఖాతాకు చేరాయంటే, కార్పొరేట్లకు ఆ పార్టీకి మధ్య పెనవేసుకున్న మైత్రి బంధం తీవ్రత అవగతమవుతుంది.ఎలక్టోరల్ బాండ్లు రాజకీయ అవినీతిని చట్టబద్ధం చేసేందుకేనని పర్యవసానాలబట్టి తెలుస్తోంది. ఎన్నికల నిధి సేకరణలో పెద్ద ఎత్తున గోప్యతతో కూడిన, పారదర్శకత లేని పద్ధతులకు బిజెపి ప్రభుత్వం తెరతీసిందని స్కీం వచ్చినప్పుడే సిపిఎం, పలు ప్రతిపక్ష పార్టీలు, ఎ.డి.ఆర్ వంటి సంస్థలు నిరసించాయి. సుప్రీం కోర్టులో సవాల్ చేశాయి. 2024 సార్వత్రిక ఎన్నికల ముంగిట బాండ్ల జారీ ప్రారంభానికి లోపే విచారణ పూర్తి చేయాలని విన్నవించిన మీదట కోర్టు గతేడాది అక్టోబర్‌లో విచారణ ముగించి తీర్పు రిజర్వ్ చేసింది. గురువారం తీర్పు వెలువరించింది. కార్పొరేట్లు అందించిన రాజకీయ నిధులకు బదులుగా రాయితీలు కట్టబెట్టడం మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం. ఇది ఆశ్రిత పెట్టుబడిదారీ లక్షణం. తొమ్మిదిన్నరేళ్లలో కార్పొరేట్లు బ్యాంకుల్లో తీసుకున్న రూ.14 లక్షల కోట్ల రుణాలను మోడీ సర్కారు రద్దు చేసింది. కార్పొరేట్ పన్నులో రూ.లక్షల కోట్ల సబ్సిడీలిచ్చింది. సహజ వనరులను, ప్రభుత్వరంగ సంస్థలను అప్పనంగా అప్పగించింది. స్వేచ్ఛాయుతమైన న్యాయబద్ధమైన ఎన్నికలకు హామీ కల్పించే విధంగా అభ్యర్థులందరూ సమాన స్థాయిలో పోటీ పడాలనే సూత్రాన్ని ఈ విధంగా లభించిన ధనబలంతో బిజెపి వమ్ము చేస్తోంది. సుప్రీం తీర్పు నేపథ్యంలో ఎన్నికల సంస్కరణలు అవశ్యమన్న డిమాండ్ బలంగా ముందుకొస్తోంది. ఎన్నికల సంస్కరణలే ప్రజాస్వామ్యానికి రక్ష

# జాతరలు...



హైదరాబాద్,తెలంగాణ నేలపైన రెండు జాతరలు ఈ నెలలోనే జరుగుతున్నాయి. ఒకటి పుస్తకాల జాతర, హైద్రాబాద్‌లో గత వారం రోజులుగా అక్షర జన సమ్మర్థంతో కొనసాగుతుండగా. ఇదే నెల 21 నుంచి మేడారంలో గిరిజన జాతరకు జనం పోటెత్తనున్నారు. మరో జాతర మన దేశ రాజధానిలో, అన్నన్ని మన నోటికందించే రైతన్నల ఆవేదనతో నినదిస్తూ ఢిల్లీని చుట్టుముడుతోంది. మొదటిది మేధో మధనానికి సంబంధించిన విజ్ఞాన వికాసాలకు సంబంధించినదైతే, చివరి రెండు వేరు వేరైనా కష్టాలను తొలగించమని వేడు కోవడ మొకటైతే, రెండోది కష్టాల కారకులను నిలదీసే చైతన్యం. ఈ రెండూ ప్రజల్లో పెరిగిపోతున్న బాధలు, కష్టాలు, వేదనలను తెలియజేస్తున్నాయి. మూడింట్లోనూ ప్రజలు సామూహికంగా పాల్గొంటున్న సందర్భమే కనపడుతుంది.'మనిషి సృష్టించిన అన్ని అద్భుతాల్లో కెల్లా పుస్తకాలు అత్యంత అద్భుత మైనవీ" అంటారు మాక్సింగోర్కి. నిజంగా పుస్తకం ఎంతో అపురూపమైనది. మానవ జీవితం చాలా పరిమితమైనది. ఈ తక్కువ కాలానికి సంబంధించిన జీవితంలోనే ఈ ప్రపంచపు అనేక అనుభవాలసారాన్ని, జ్ఞానాన్ని పొందగల ఏకైక సాధనం పుస్తకమే. ఒక కొత్త అనుభూతిని, ప్రేరణను ఆలోచనను, ఎరుకను కలిగి ఈ నిశబ్ద పుస్తకం. పుస్తకాలు, మస్తకానికి అందించే ఆహారం. వాస్తవంగా ఏ పుస్తకం చదవాలో కూడా తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. మార్కెట్ మాయాజాలాలు తీసుకొస్తున్న పుస్తకాలు చాలానే వున్నాయి. కొన్నిభ్రమలను, వక్రీకరణలతో కూడిన సారాన్ని అందించేవి వుం టాయి. సామాజిక వాస్తవికతలను మరుగుపరిచి, ఊహల్లో విహరింపజేస్తాయి. కొన్ని అందుకనే ఎంపిక చాలా కీలకమైన విషయం. మనిషి ఆలోచనలు వికాసం పొందే, సత్యశోధనకు ప్రేరణలిచ్చే ప్రగతిశీల అభ్యుదయ పుస్తక ప్రచురణ సంస్థలు ఎన్నో, దశాబ్దాలుగా అలాంటి పుస్తకాలను వెలుగులోకి తెస్తూనే ఉన్నాయి. మన పేజీ అందరికీ తెలుసు, కేవలం 23 కమ్యూనిస్టు మేనిఫెస్టో పుస్తకం, ప్రపంచ గమనాన్ని, ప్రాపంచిక దృక్పథాన్ని విప్లవాత్మకంగా మార్చివేసింది. వాస్తవిక పునాదుల పై నుండి కొత్త చూపును అందించింది. ప్రపంచ గమన మూలసూత్రాలను విప్పి పెట్టింది. మనిషి కేంద్రంగా ఈ ప్రపంచాన్ని మార్చుకోవటమెలాగో నేర్పింది. ఆ పుస్తకం ఒక సంచలనం. దీనికంటే ఎన్నో తరాల ముందు ప్రపంచంలో మత గ్రంథాలూ వచ్చాయి. అవికూడా మానవునిపై దేవుని కేంద్రంగా చేసుకుని మాట్లాడాయి. మనుషుల ప్రవర్తనలు, బాధలు, కన్నీళ్లు, వేదనల గురించీ చెప్పాయి. కానీ దేవుని సంప్రాప్తితాలని నుడి వాయి. కర్మఫలితాలని చెప్పాయి. వాటిని మార్చుకోలేమన్నాయి. ఇవి మానవున్ని ఆధార జీవిగామలిచాయి. ఓదార్పులను మాత్రమే ఇవ్వగలి గాయి. కాబట్టి చదవటానికి పుస్తకాల ఎంపిక కూడా ముఖ్యమైనది. 36వ పుస్తక ప్రదర్శనగా హైద్రాబాద్ బుక్ ఫెయిర్‌లో ఈ సారి పుస్తక దుకాణాలు ఎక్కువగా పెట్టారు. ఏర్పాట్లపై వస్తున్న సూచనల మేరకు నిర్వాహకులు ఈ సారినే చేశారు. కానీ పుస్తక సందర్శకులు కాస్త మందగించారు. అమ్మకాలు కూడా సన్నగిల్లాయి అంటున్నారు. దీనికి కారణం, ఫిబ్రవరి నెల కావటం. విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పరీక్షల తయారీ కాలం. అంతే కాక వేసవి కాలపు ఆరంభ సమయమూ ఒక సమస్య. ఏది ఏమయినా ప్రదర్శన సంద ర్భంగా ఏర్పాటు చేసిన, సాహిత్య చర్చలు, పుస్తకావిష్కరణలు, సామాజిక విషయాల విశ్లేషణలు చాలా బాగా జరుగుతున్నాయి. అనేక మంది రచ యితలు, కవులు, మేధావులు కలుసుకోవడం ఇదో గొప్ప సందర్భం.ఇక ఆసియాలోనే అతిపెద్ద ఆదివాసీ పండగ, తెలంగాణ కుంభ మేళాగా ప్రసిద్ధమయిన మేడారం జాతరకూ ప్రజలు వెల్లువెత్తనున్నారు. ఇప్పటికీ జనం చేరుకుని మొక్కులు తీరుస్తున్నారు, చుట్టు ప్రక్కల ఏడేని మిది రాష్ట్రాల నుండీ జనం వచ్చే ఈ జాతర ఈ నెల 21న ప్రారంభమవుతుంది. కోట్లాది మంది భక్తులు జాతరలో పాల్గొంటారు. ఆనాడు కాక తీయ సామ్రాజ్యంలో రాజుకు వ్యతిరేకంగా ఆదివాసీ గిరిజన తెగ నాయకులు చేసిన పోరాటంలో అమరులయిన సారక్క, సమ్మక్క, జంపన్న దొర, పగిడిద్దరాజుల జ్ఞాపకార్థం ఉత్సవమిది. ఇంకా అనేక కథలు దీని చుట్టూ అల్లుకుని ఉన్నాయి. ఆ జాతరలో పాల్గొనే ప్రజలు తమ బాధలను తీర్చమని, కోర్కెలను నెరవేర్చమని, మొక్కులు మొక్కుతారు. ఏడాదికేడాది జనం పెరుగుతూనే వున్నారు. ఎందుకంటే జనం బాధలూ, కోర్కెలూ, పెరుగుతూనే ఉన్నాయి. తీర్చే నాయకులు లేకుండా పోయారు. ఏం చేయాలో తెలి యని పరిస్థితిలో జనం ఆధ్యాత్మిక నమ్మకాలపై ఆధారపడుతుండటాన్ని ఇవి మనకు తెలియజేస్తాయి. అయినప్పటికీ పెద్ద యెత్తున ప్రజలు కదిలే జాతర ఇది. సమూహ సందర్భాలు ప్రజల్లో ఒక ఉత్సాహం, భరోసా, ధైర్యం కలుగజేస్తాయి. వారికి తగిన ఏర్పాట్లను సౌకర్యాలను కలిగించటం ప్రభుత్వాల బాధ్యత.ఇక ఢిల్లీలో జరుగుతున్న డిమాండ్ల జాతరకూ రైతులు పెద్ద యెత్తున కదలి వచ్చారు. గ్రామీణ ప్రజల సమ్మెకు దిగారు. ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయడం, ఆదుకోవాలని కోరటం ఇందులోని అంశాలు. కానీ ప్రభుత్వం మేకలు కొట్టి, కాంక్రీటుతో గోడలు కట్టి, బుల్లెట్లతో దాడులు చేస్తూ అన్నదాతలను అణచివేయడం దారుణం. వీటన్నింటికీ వచ్చే ఎన్నికల జాతరలోనే సరైన పరిష్కారాన్ని వెతుక్కోవాలి.

# ప్రకాశం జిల్లా పర్చూరు ఇంచార్జిగా యడం బాలాజీ

అమరావతి,వైఎస్సార్సీపీ అధిష్ఠానం.. విడతల వారీగా నియోజకవర్గాల ఇన్ చార్జిలను ప్రకటిస్తూ వస్తోంది. ఇప్పటికే 6 జాబితాలను ప్రకటించిన అధిష్ఠానం..తాజాగా ఏడవ జాబితాను రిలీజ్ చేసింది. ప్రకాశం జిల్లా పర్చూరు ఇంచార్జిగా యడం బాలాజీని ప్రకటించింది. కందుకూరు ఇంచార్జిగా కటరీ అరవింద యాదవ్ ను ప్రకటించారు. ఇప్పటి వరకు విడుదల చేసిన జాబితాలలో.. 69 మంది ఎమ్మెల్యే అభ్యర్థుల పేర్లు , 16 మంది ఎంపీ అభ్యర్థుల పేర్లు ఉన్నాయి. అందులో 33 మంది సిట్టింగులకు మొండి చెయ్యి చూపించారు. తాజాగా విడుదల చేసిన ఏడో జాబితాలో.. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో మరో ఇద్దరు సీనియర్ నేతలకు జగన్ షాకిచ్చారు. కందుకూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్ రెడ్డి, పరుచూరు నియోజకవర్గ వైసీపీ ఇన్ చార్జి బాధ్యతల నుంచి తప్పించి, ఆమంచి కృష్ణమోన్ కు టికెట్లు నిరాకరించారు. తొలి నుంచీ ఇదే అనుకుంటున్నప్పటికీ.. శుక్రవారం రాత్రి పార్టీ అధిష్ఠానం అధికారికంగా ప్రకటిచింది. ఇద్దరి పేర్లతో ఏడవ లిస్ట్ ను విడుదల చేయగా.. కందుకూరులో తిరుపతి జిల్లా గూడూరుకు చెందిన పెంచలయ్య కుమార్తె అరవింద యాదవ్ ను ఇన్ చార్జిగా నియమించారు. పరచూరు బాధ్యతల నుంచి ఆమంచిని తప్పించి.. చీరాలకు చెందిన యడం బాలాజీని ఇన్ చార్జిగా నియమించారు. 2014లో జరిగిన ఎన్నికల్లో చీరాల వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బాలాజీకి.. 2019లో పార్టీ టికెట్ అవ్వకపోవడంతో టీడీపీలో చేరారు.ఇప్పుడు అమెరికాలో ఉంటున్న ఆయనను సీఎం జగన్.. పిలిపించుకుని మరీ వైసీపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించడం గమనార్హం. ఆ వెంటనే పర్చూరు బాధ్యతలను అప్పగించారు. తనను పక్కనపెట్టి మరీ.. యడం బాలాజీకి బాధ్యతలు అప్పజెప్పడంతో.. ఆమంచి అధిష్ఠానంపై గుర్రుగా ఉన్నారు. ఇప్పటికిప్పుడు ఆమంచిని పక్కనపెట్టడంపై వైసీపీలో ఉన్న నేతలే పెదవి విరుస్తున్నారు. కాగా.. నియోజకవర్గాల ఇన్చార్జిల తొలి జాబితాలో 11 అసెంబ్లీ

# హర్యానాలో కురుమ సంఘం భవనానికి కృషి చేస్తా

హైదరాబాద్,హర్యానా రాష్ట్రంలో కురుమ సంఘం భవన నిర్మాణానికి అవసరమైన స్థలాన్ని ప్రభుత్వం ద్వారా కేటాయించేందుకు కృషి చేస్తానని హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. హైదరాబాద్‌లోని రాష్ట్ర కురుమ సంఘం కార్యాలయంలో సంఘం అధ్యక్షుడు, ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం ఆధ్వర్యంలో నిర్వహించిన షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ డెలిగేట్స్ 2024 సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ కురుమలు రాజకీయంగా రాణించి, చట్ట సభలలో ప్రాతినిధ్యం వహించాల్సిన అవసరంఉందని పేర్కొన్నారు. హర్యానా లో కురుమ అకాడమిక్ హాస్టల్ భవనం కోసం స్థలం కావాలని ఎమ్మెల్సీ కోరగా ప్రభుత్వం తరపున కేటాయించేందుకు గాను తన వంతు కృషి చేస్తానని తెలిపారు. మాజీ కర్నాటక మంత్రి హెచ్ఎం రేవన్న మాట్లాడుతూ దేశంలోని వివిధ రాష్ట్రాల్లో 12 కోట్ల మంది కురుమలు ఉన్నారని, ఒక్కో రాష్ట్రంలో ఒక్కో విధంగా కురుమలను పిలుచుకుంటారని తెలిపారు. ఎమ్మెల్సీ యెగ్గె మల్లేషం మాట్లాడుతూ దేశంలోని అన్ని రాష్ట్రాల్లో దశల వారీగా కురుమ వసతి హాస్టల్ భవనాలను నిర్మించి అందులో అకాడమిక్ స్టడీ సర్కిల్‌లను ఏర్పాటు చేసి నిరుపేద కురుమలకు ఐఏఎస్, ఐపీఎస్ పోటీ పరీక్షలకు కోచింగ్ ఇప్పించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. జాతీయ సమావేశంలో షెపర్డ్ ఇండియా ఇంటర్నేషనల్ వ్యవస్థాపక అద్యక్షుడు ఎహెచ్ విశ్వనాథ్, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బూరుగడ్డ నాగేష్, క్యామ మల్లేషం, రాష్ట్ర కురుమ సంఘం ప్రధాన కార్యదర్శి బండారు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సాధికారతకే బీసీ కులగణన..!

హైదరాబాద్, తెలంగాణ శాసనసభ శుక్రవారం ఓ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. జనాభా దామాషా ప్రకారం తమ వాటా తమకు కల్పించాలంటూ బీసీ వర్గాలు దశాబ్దాలుగా చేస్తున్న డిమాండ్ల మేరకు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. గత అసెంబ్లీ ఎన్నికల వేళ.. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ చెప్పినట్లు 'ఎంత జనాభాకు.. అంత వాటా' విధానానికి కట్టుబడిన తెలంగాణలోని రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో సమగ్ర కులగణన చేపట్టాలని ప్రభుత్వం తీర్మానాన్ని ప్రవేశపెట్టింది. బీసీ,రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రవేశపెట్టిన ఈ తీర్మానానికి శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. రాష్ట్రంలోని ప్రజలందరి వాస్తవ స్థితిగతులు, వారి వివరాలను శాస్త్రీయంగా సేకరించేందుకు, ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి, రాజకీయ అవకాశాల ప్రణాళికలను రూపొందించడానికి వీలుగా ఈ కులగణనను చేపట్టనున్నారు. ఇంతకూ బీసీ కులగణన ఎందుకంటే..భారత రాజ్యాంగంలోని 15(4), 16(4) (5) ప్రకారం బీసీలకు విద్య– ఉద్యోగాల్లో కల్పించిన రిజర్వేషన్లను సక్రమంగా అమలు చేయటానికి ఇది అత్యంత అవసరం. ఇప్పటి వరకు తెలంగాణలో ఏ కులాలకు విద్య, ఉద్యోగ రంగాల్లో ఏ మేరకు ప్రాతినిధ్యం ఉంది? ఏయే కులాలు వివక్షకు గురవుతున్నాయి? ఆయా కులాల్లోని అసమానతలు ఏ స్థాయిలో ఉన్నాయి? వంటి అంశాలు కులగణనతో స్పష్టంగా తెలుస్తాయి. ఇవన్నీ తెలియాలంటే.. ముందుగా కులాల వారీగా జనాభా, వారి వివరాలు తెలియాలి.

చట్టానికి తూట్లు.. కంచర్లకు కోట్లు..!

మన రాజ్యాంగం పంచాయతీ రాజ్, మున్సిపల్ ఎన్నికల్లో బీసీలకు ఇచ్చిన రిజర్వేషన్లు అమలు కావాలంటే.. వార్డు మొదలు మండలం, మున్సిపాలిటీ వరకు అక్కడ జనాభా ఎంత? అందులో బీసీ జనాభా ఎంతో తెలియాలి. ఒకవేళ అక్కడ బీసీ జనాభా ఎక్కువ ఉంటే.. ఆ సీట్లను బీసీలకు కేటాయిస్తారు. కానీ.. చట్టబద్ధమైన కులగణన వివరాలు లేకపోవటంతో ప్రస్తుతం లాటరీ పద్ధతిలో బీసీలకు స్థానాలు కేటాయిస్తున్నారు. ఏ గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలను బీసీలకు కేటాయించాలి? ఏ మేరకు ఇవ్వాలనేదానిపై పలు కోర్టు కేసులూ నడుస్తున్నాయి. సమగ్ర బీసీ కులగణన జరిగితే.. ఈ తలనొప్పులన్నీ శాశ్వతంగా తప్పిపోతాయి. 1992లో వచ్చిన మండల్ కమిషన్ కేసులో సందర్భంగా సుప్రీంకోర్టు 11 మంది జడ్జిల రాజ్యాంగ ధర్మాసనం.. బీసీ కులాల ఆర్థిక, సామాజిక ప్రగతిని పరిశీలించి, వారిలో అభివృద్ధి చెందిన కులాలను బీసీ జాబితా నుంచి తొలగించాలని తీర్పు చెప్పింది. అది అమలు కావాలంటే.. కులాల వారీ జనాభా, ఆయా కులాల్లోని ఉద్యోగుల వాటా, విద్యావంతుల శాతం వంటి లెక్కలు తేలాలి. కనుక కులగణన అవసరమే. రిజర్వేషన్ల కేసులు సుప్రీంకోర్టు, హైకోర్టు ముందుకు వచ్చిన ప్రతిసారీ స్పష్టమైన కులగణన చేయాలంటూ ఆయా కోర్టులు కేంద్రానికి ఆదేశాలు ఇస్తూనే వచ్చాయి. ఇక.. 1992 మండల్ కేసు, 2006లో కేంద్ర విద్యాసంస్థల్లో రిజర్వేషన్లపై పెట్టిన కేసు, 2010లో పంచాయతీరాజ్ రిజర్వేషన్ల కేసు ఇలా పలు కేసుల విచారణ సందర్భంగా సుప్రీంకోర్టు బీసీ కులాల లెక్కలు తేల్చాలని పేర్కొంది.దేశంలో ఎస్సీ, ఎస్టీ, బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ రంగాల్లో రిజర్వేషన్లు ఉన్నా.. కేవలం ఎస్సీ, ఎస్టీలకు కులగణన జరుగుతోంది. దీనివల్ల వారు తమ జనాభాకు అనుగుణంగా అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పొందుతున్నారు. అటు.. కేంద్రంలో, రాష్ట్రాల్లో ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ ఏర్పాటు చేసి వారికోసం బడ్జెట్ కేటాయింపులు జరుగుతున్నాయి. కానీ.. బీసీల విషయంలో ఇది జరగటం లేదు. బీసీ జనాభా లెక్కలు బయటికొస్తే.. బీసీలకు ఆ వెసులుబాటు లభిస్తుంది. 1971 నాటి అనంతరామన్ కమిషన్, 1989 నాటి మండల్ కమిషన్ నివేదికల ఆధారంగా ఇన్నాళ్లుగా మనం బీసీలకు విద్య, ఉపాధి అవకాశాలను కల్పిస్తూ వస్తుండగా, గత 30 ఏళ్లలో బీసీల్లో వచ్చిన సామాజిక, ఆర్థిక, రాజకీయ ప్రగతి మీద సాధికారమైన లెక్కలేవీ లేవు. కనుక తాజా బీసీ గణన ఈ లోటును తీరుస్తుంది. దీనివల్ల అభివృద్ధి చెందిన బీసీ కులాలను జాబితా నుంచి తొలగించి, వెనకబడిన బీసీ కులాలకు న్యాయం చేయవచ్చు.తెలుగు రాష్ట్రాల్లో బీసీలను నాలుగు గ్రూపులుగా వర్గీకరించారు గానీ.. కేంద్రంలో, అనేక రాష్ట్రాల్లో బీసీలంతా ఒకే రిజర్వేషన్ గొడుగు కింద ఉన్నారు. అనేక విజ్ఞప్తుల తర్వాత కేంద్రం జస్టిస్ రోహిణి కమిషన్‌ను నియమించి బీసీల విభజనకు ముందడుగు వేసింది. కానీ.. కులగణన వివరాలు లేకపోవడంతో రోహిణి కమిషన్ ఏదీ తేల్చలేకపోయింది. కనుక కులగణన అవసరం ఉన్నదని చెప్పక తప్పదు.జాతీయ బీసీ కార్పొరేషన్, రాష్ట్ర బీసీ కార్పొరేషన్ వంటి సంస్థలు ఉన్నప్పటికీ.. ఆయా కులాల జనాభా లెక్కలు లేకపోవటంతో బీసీలకు బడ్జెట్ కేటాయింపుల్లో తగిన న్యాయం జరగటం లేదు. దీంతో ప్రభుత్వాల దయ మీద బీసీల బతుకులు ఆదారపడుతూ వస్తున్నాయి. స్పష్టమైన గణాంకాలు ఉంటే.. ప్రభుత్వాలకూ ఈ విషయంలో ఇబ్బందులు తప్పుతాయి. అలాగే.. ఆయా కులాల జనాభా లెక్కను బట్టి సంక్షేమ పథకాలకు కేటాయించే నిధుల విషయంలోనూ స్పష్టత వస్తుంది.

# టీడీపీలో ఉంటూ వైసీపీ కోసం పనిచేశారు

అమరావతి,మరోసారి తన సోదరుడు, బెజవాడ ఎంపీ కేశినేని నానిపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు టీడీపీ సీనియర్ నేత కేశినేని చిన్ని.. కేశినేని నాని ఊసరవెల్లి.. టీడీపీలో ఉంటూ వైసీపీ కోసం కేశినేని నాని పని చేశాడు.. ఢిల్లీలో నారా లోకేష్ ఏయే లాయర్లను కలిశారు.. ఎవరెవరితో మాట్లాడుతున్నారనే విషయాన్ని వైసీపీకి చేరవేశారంటూ ఆరోపించారు. చంద్రబాబు కోసం పూజలు చేసిన కేశినేని నాని.. ఇప్పుడు ఆయన్నే విమర్శిస్తున్నాడని మండిపడ్డారు. విజయవాడ వెస్టులో టిక్కెట్లు ఇప్పిస్తానని కేశినేని నాని.. ఇద్దరి దగ్గర నుంచి కోట్లాది రూపాయలు తీసుకున్నారు. తామిచ్చిన డబ్బులు తిరిగి ఇచ్చేయమని నానిపై ఒత్తిడి తెస్తున్నారు. కేశినేని నాని కాల్ రికార్డ్స్ కూడా ఉన్నాయన్నారు.కేశినేని నాని వసూలు రాజా.. నన్ను పిట్టల దొర అంటున్న కేశినేని నాని విషయాన్ని త్వరలో ప్రజలే తేలుస్తారని హెచ్చరించారు కేశినేని చిన్ని.. సీఎం వైఎస్ జగన్ వద్ద.. వైసీపీ ఇన్చార్జుల వద్ద కేశినేని నాని పాలేరు పని చేస్తున్నారని మండిపడ్డారు. కేశినేని నానిది సైకో మనస్తత్వం. విజయవాడ ఎంపీ టిక్కెట్ కేశినేని నానికి ఇవ్వడం కూడా వైఎస్ జగన్‌కు ఇష్టం లేదు అన్నారు. దేవినేని అవినాష్, వెల్లంపల్లి శ్రీనివాస్ వంటి వారికి కేశినేని నాని అసిస్టెంట్ పని చేస్తున్నారు అంటూ విమర్శలు గుప్పించారు టీడీపీ సీనియర్ నేత కేశినేని చిన్ని. కాగా, గతంలోనూ కేశినేని బ్రదర్స్ మధ్య వివిధ అంశాలపై మాటల యుద్ధం సాగుతోన్న విషయం విదితమే.

# భారీగా తగ్గిన విదేశీ కరెన్సీ నిల్వలు

న్యూఢిల్లీ,విదేశీ కరెన్సీ నిల్వలు భారీగా తగ్గాయి. ఫిబ్రవరి 9తో ముగిసిన వారంలో విదేశీ మారక నిల్వల్లో 5.24 బిలియన్ డాలర్ల క్షీణత నమోదైందని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెల్లడించింది. మొదటి వారంలో విదేశీ మారక నిల్వలు 5.73 బిలియన్ డాలర్లు పెరిగాయి. ఆర్‌బిఐ (రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా) శుక్రవారం ఫిబ్రవరి 16, 2024న విదేశీ మారక నిల్వల డేటాను విడుదల చేసింది. ఈ డేటా ప్రకారం విదేశీ మారక నిల్వలు 5.24 బిలియన్ డాలర్లు తగ్గి 617.23 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. ఇది మొదటి వారంలో 622.469 బిలియన్ డాలర్లు. ఆర్‌బీఐ గణాంకాల ప్రకారం విదేశీ కరెన్సీ ఆస్తులు కూడా భారీగా తగ్గాయి. విదేశీ కరెన్సీ ఆస్తులు 4.80 బిలియన్ డాలర్లు తగ్గి 546.52 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.ఆర్‌బీఐ వద్ద బంగారం నిల్వలు తగ్గుముఖం పట్టాయి. ఆర్‌బీఐ బంగారం నిల్వలు 350 మిలియన్ డాలర్లు తగ్గి 47.73 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. %ూణ=%లో క్షీణత కూడా ఉంది. ఇది 55 మిలియన్ డాలర్లు తగ్గి 18.13 బిలియన్ డాలర్లకు చేరుకుంది. అంతర్జాతీయ ద్రవ్య నిధి (%×వీఖీ%)లో డిపాజిట్ చేసిన నిల్వలలో కూడా క్షీణత ఉంది. ఇది 28 మిలియన్ డాలర్లు తగ్గి 4.82 బిలియన్ డాలర్లకు చేరుకుంది. ఫిబ్రవరి 16న కరెన్సీ మార్కెట్‌లో డాలర్‌తో రూపాయి బలపడింది. ఒక డాలర్‌తో పోలిస్తే రూపాయి 4 పైసలు బలపడి 83.01 వద్ద ముగిసింది. ఇది క్రితం ట్రేడింగ్ సెషన్‌లో రూ. 83.05 స్థాయి వద్ద ముగిసింది.దేశీయ కరెన్సీని స్థిరీకరించడానికి కరెన్సీ మార్కెట్లలో %=దీ×% జోక్యం చేసుకున్నప్పుడు విదేశీ కరెన్సీ ఆస్తులలో పెద్ద మార్పు కనిపిస్తుంది. కరెన్సీ మార్కెట్లలో జోక్యం కారణంగా, విదేశీ కరెన్సీ ఆస్తులు పెరుగుతాయి లేదా తగ్గుతాయి. ఇది %=దీ×% విదేశీ మారక నిల్వలను ప్రభావితం చేస్తుంది. దేశం బాహ్య ఫైనాన్సింగ్ అవసరాలను తీర్చగల సామర్థ్యం భారతదేశానికి ఉందని %=దీ×% గవర్నర్ ఇప్పటికే చెప్పారు.

# మేడారం జాతరకు అందుబాటులో హెలికాప్టర్ సేవలు

హైదరాబాద్, మేడారం సమ్మక్క సారక్క జాతరలో ప్రత్యేక ఆకర్షణగా హెలికాప్టర్ సేవలు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 21 నుంచి 24వ తేది వరకు మహాజాతర నేపథ్యంలో టూరిజం శాఖ ఆధ్వర్యంలో.. బెంగళూర్‌కు చెందిన తుంబి ఏవియేషన్ సంస్థ భక్తులకు హెలికాప్టర్ సేవలను అందించనుంది. అయితే గత 2 జాతరలతో పోలిస్తే ధరలు పెంచడంతో.. తగ్గించే విషయంపై అధికారులు చర్చిస్తున్నారు. మేడారం సమ్మక్క సారలమ్మ జాతరకు 2010లో హెలికాప్టర్ సర్వీసులు ప్రారంభమయ్యాయి. మొదటగా టర్బో ఏవియేషన్ ఆధ్వర్యంలో మామునూర్ ఎయిర్ పోర్ట్ నుంచి వీటిని నడిపారు. 2018 జాతరకు వచ్చేసరికి మరో 2 సంస్థలు రంగంలోకి దిగాయి.అయితే 2020,2022 వచ్చేసరికి కరోనా కారణంగా ఒకే సంస్థ ముందుకొచ్చింది. ఈ సారి కూడా ఒకే హెలికాప్టర్ ద్వారా సేవలు అందించనున్నారు.తుంబి ఏవియేషన్ సంస్థ అందిస్తున్న హెలికాప్టర్ సేవల్లో ప్రధానంగా జాయ్ రైడ్ పేరుతో.. జాతర జరిగే ప్రాంతం మీదుగా 6 నుంచి 7 నిమిషాల పాటు హెలికాప్టర్ చక్కర్లు కొట్టనుంది. అమ్మవారి గద్దెల పక్క నుంచి మొదలయ్యే రైడ్ జంపన్నవాగు, చిలుకలగుట్ట పక్క నుంచి చుట్టూరా ఉండే జాతర పరిసరాల మీదుగా ఉంటుంది. దీనికోసం ఒక్కొక్కరి నుంచి 4800 రూపాయలు వసూలు చేయనున్నారు. ఇక షటిల్ సర్వీస్ పేరుతో హనుమకొండ నుండి మేడారం జాతరకు మరో జర్నీ ఉంటుంది. హెలికాప్టర్‌లో ఒకేసారి ఆరుగురు ప్రయాణించే వీలుంది. ఇందులో ఒక్కొకరికి రానుపోను రూ.29 వేలు తీసుకుంటారు. ఇందులో భాగంగా స్పెషల్ పాస్ ఇస్తారు. దీంతో అమ్మవారి గద్దెల వద్ద వీవీఐపీ దర్శనం చేసుకునే అవకాశం ఉంటుంది. 2022లో హనుమకొండ నుంచి మేడారం రైడ్‌కు ఒక్కొకరికి 20 వేల రూపాయలు టికెట్ పెట్టారు. జాతరలో ఏరియల్ వ్యూ, జాయ్‌రైడ్ కోసం ధర రూ.3,700గా నిర్ణయించారు. అయితే తుంబి ఏవియేషన్ సంస్థ ప్రస్తుతం ధరలను మరింత పెంచింది. హనుమకొండ నుంచి 29వేల రూపాయలు, మేడారం లోకల్ జాయ్ రైడ్ అయితే 4,800 రూపాయలతో అధికారులకు వారం కింద కొటేషన్ ఇచ్చింది. పెరిగిన హెలికాప్టర్ ఫ్యూయల్ ధరల వల్లే రేట్లు పెంచామని తుంబి ఏయిర్‌వేస్ ప్రతినిధులు చెబుతున్నారు. పెరిగిన ధరలు భక్తులకు ఇబ్బంది కలిగేలా ఉన్నాయని టూరిజం అధికారులు సంస్థ దృష్టికి తీసుకెళ్లారు. పెంచిన ధరల్లో ఎంతో కొంత తగ్గించేలా చూసేందుకు జిల్లా అధికారులు ప్రయత్నిస్తున్నారు.

## భారత్‌లో 2 లక్షల 'ఎక్స్' ఖాతాల నిషేధం

న్యూఢిల్లీ,సోషల్ మీడియా వాడకంతో పాటే దానిని దుర్వినియోగం చేసే వారి సంఖ్యా పెరిగిపోయింది. నిబంధనలను ఉల్లంఘించే యూజర్ల పట్ల ఎలాన్ మస్క్ నేతృత్వంలోని 'ఎక్స్' సంస్థ నిత్యం కన్నేసి ఉంచుతుంది. దేశంలో అలా గీత దాటిన 2 లక్షలకుపైగా ఖాతాలను ఆ సంస్థ తొలగించింది. డిసెంబర్ 26-జనవరి 25 మధ్య మొత్తం 2,3,1215 ఖాతాలను నిషేధించింది. పిల్లలపై లైంగిక వేధింపులు, అనుమతి లేకుండా ఒకరి అసభ్యకర చిత్రాలను ట్యాగ్ చేయడం, షేర్ చేయడం వంటి ఆరోపణలపై తొలగించినవే వీటిలో అధికంగా ఉన్నాయి.టెర్రరిజానికి ఊతమిస్తున్న మరో 1945 అకౌంట్లను కూడా ఈ మైక్రో-

# దేశ రైతులు ద్రోహులా?

న్యూఢిల్లీ,మరోసారి రైతులు తమ డిమాండ్లకు దేశ రాజధాని పరిసరాల్లో వీధుల్లోకి రావలసింది. వారి డిమాండ్ల మంచిచెడులను అటుంచితే, ఈ సందర్భంగా రైతుల గురించి ముఖ్యంగా సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున విషప్రచారం కొనసాగుతూ ఉండటం దురదృష్టకరం. ఒకప్పుడు దేశానికి అన్నం పెట్టే రైతులను 'జై కిసాన్' అంటూ హీరోలుగా చూసిన దేశంలో నేడు ఖలిస్తాన్ మద్దతుదారులుగా చిత్రీకరించే దుస్థితికి దిగజారడానికి మించిన దేశద్రోహం మరొకటి ఉండదు. నరేంద్ర మోడీ ప్రభుత్వం 2020లో తీసుకొచ్చిన వివాదస్పదమైన మూడు రైతు చట్టాల పట్ల చెలరేగిన రైతుల ఆగ్రహ జ్వాలలు సుమారు సంవత్సరం పాటు నిరసనలకు దారితీయగా, స్వయంగా ప్రధాన మంత్రి జోక్యం చేసుకొని, ఆ చట్టాలను ఉపసంహరించుకొంటున్నట్టు పార్లమెంట్‌లో విడుదలకు అనుమతి లభించింది. ఈ సందర్భంగా కనీస ధరకు చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చినప్పటికీ గత మూడేళ్లలో ఆ దిశలో ఎటువంటి ప్రయత్నం జరగకపోవడంతో రైతులు అసహనానికి గురవుతున్నారు.తిరిగి ఇప్పుడు 'చలో ఢిల్లీ' పేరుతో రైతులు ఉద్యమిస్తున్నారు. ఇప్పుడు రైతులు కొత్తగా ప్రభుత్వం ముందుకు ఈ డిమాండ్లు తీసుకురావడం లేదు. ఎన్నికల ముందు ప్రతిపక్షాలు వీరిని రెచ్చగొడుతున్నాయంటూ బాధ్యత రహితంగా వ్యాఖ్యలు చేస్తున్నారు. నిజంగా ప్రతిపక్షాలకు అంతటి బలం ఉంటే ఎన్నికల్లోనే తమ ప్రతాపం చూపే ప్రయత్నం చేసేవి గదా! చివరకు కనీసం మద్దతు గురించి కేంద్ర ప్రభుత్వం నియమించిన 'నిపుణుల కమిటీ' సభ్యుడు ఒక టివి చర్చలో ఉద్యమిస్తున్న రైతులను 'దేశద్రోహులు' అని గుర్తించారంటే 'రైతు వ్యతిరేక' లేదా రైతుల సమస్యలపట్ల కనీసం అవగాహనలేని వ్యక్తులు నేడు కీలక స్థలంలో ఉండటంతో పరిస్థితులను అర్థం చేసుకోలేకపోతున్నారు.స్వాతంత్ర్యం తర్వాత ప్రధాని పదవిలో ఉన్నవారిలో కేవలం ఇద్దరు మాత్రమే నిజమైన రైతులు లేదా వారి ప్రతినిధులు ఉన్నారని చెప్పవచ్చు. వారిలో అగ్రనేత చరణ్ సింగ్. ఆయన ప్రధానిగా పార్లమెంట్ ముఖం చూడకుండానే రాజీనామా చేశారు.ఆ తర్వాత హెచ్‌డి దేవెగౌడ 11 నెలలకు మించి పదవిలో ఉండలేకపోయారు. మిగిలిన ప్రధానులు ఎవ్వరికీ రైతుల సమస్యలపట్ల సరైన అవగాహన లేకపోవడంతో వారి సమస్యలపై ప్రభుత్వ సంస్థల ప్రయోజనాలను చూస్తున్నారు. అయితే, ఇందిరా గాంధీ ప్రధాని పదవి చేపట్టగానే మొదటి సారిగా అమెరికా పర్యటనకు వెళ్లినప్పుడు 'ఓ భిక్ష పాత్రతో భారత్ ప్రధాని అమెరికాకు వచ్చారు' అని అక్కడి మీడియా పతాక శీర్షికతో వార్తలు రాయడంతో ఆమె అవమానంగా భావించారు. వెంటనే భారత్‌లో ఆహారోత్పత్తులు పెంచాలని దృఢమైన నిర్ణయం తీసుకొని, ఆహార విప్లవాన్ని పట్టుదలతో సాధించారు. ఈ సందర్భంగా అధిక దిగుబడి వంగడాలు రూపొందించడంలో ఆమెకు బాసటగా ఎంఎస్ స్వామినాథన్ నిలిచారు. ఈ మధ్య ప్రధాని మోడీ దేశ అభివృద్ధి నాలుగు 'కులాలు' తనకు ప్రధానం యువత, మహిళలు, పేదలు, రైతులు అని చెప్పడం ద్వారా రైతుల అభ్యున్నతి పొందింది. అయితే 2022 నాటికి రైతుల ఆదాయం రెట్టింపు చేస్తానని ప్రధాని ప్రకటించిన విషయం గురించి మాట్లాడటం లేదు.మరోవంక, తన ప్రభుత్వం పట్ల రైతుల పట్ల ఆగ్రహంతో ఉన్నారని ఎన్నికల ముందు హడావుడిగా సింగ్, స్వామినాథన్‌లకు 'భారత్ రత్న' లను వినిపించారు. కానీ రైతుల సమస్యల గురించి పట్టించుకోవడం లేదు. పశ్చిమ ఉత్తరప్రదేశ్ రైతులలో ఇప్పటికీ విశేషమైన ప్రభావం గల చరణ్ సింగ్‌కు 'భారతరత్న' ప్రకటించడంతో పార్లమెంట్‌కు సొంతంగా ఎన్నిక కాలేక ఇబ్బంది పడుతున్న ఆయన మనుమడు జయంత్ చౌదరి 'ఇండియా' కూటమి నుండి నిష్క్రమించి 'ఎన్‌డిఎ' కూటమిలో చేరుతున్నట్లు ప్రకటించారు. బిజెపి రాజకీయంగా లోక్‌సభ ఎన్నికలలో ప్రయోజనం పొందే అవకాశం ఉంది. అయితే, కనీస మద్దతు ధరతో పాటు ఇతర డిమాండ్లపై ఇప్పటికి మూడు సార్లు కేంద్ర మంత్రులతో రైతు సంఘాల నాయకులు చర్చలు జరిపినా ప్రయోజనం లేకపోయింది. తమ డిమాండ్లు ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి దేశసరిహద్దులను మూసివేస్తూ కంచెలు వస్తున్నట్లుగా ఢిల్లీ చుట్టూ తీవ్రమైన నిర్బంధాలకు దిగుతున్నారు. భారీ ఎత్తున భద్రతా దళాలను మోహరింపచేసి రైతులు కదలకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారు.2020లో రైతుల మధ్య చీలికలు తీసుకొచ్చి, వారిలో ఖలిస్థాన్ ఉగ్రవాదులు చేరిపోయారంటూ ప్రచారం చేస్తూ ఉద్యమాన్ని అణచివేయడం ప్రభుత్వానికి సాధ్యం కాలేదు. దాంతో ఇప్పుడు ముందుగానే ప్రభుత్వం అప్రమత్తమై రైతులు అసలు ఢిల్లీకి రాకుండా కట్టడి చేసే ప్రయత్నం చేస్తున్నారు. కనీసం మద్దతు ధరను చట్టబద్ధం చేస్తే ఆహార ద్రవ్యోల్బణం పెద్ద ఎత్తున పెరుగుతుందని, ప్రభుత్వంపై రూ. 10 లక్షల కోట్లమేరకు అదనపు వ్యయం అవుతుందని నిరాధారమైన కథనాలు నేడు మీడియాలో వ్యాపిస్తున్నాయి. భారత్‌ను 5 ట్రిలియన్ ఆర్థిక వ్యవస్థగా, ప్రపంచంలో మూడో పెద్ద ఆర్థిక వ్యవస్థగా మారుస్తామని చెబుతున్న ప్రధాని మోడీ రైతులను ఆర్థికంగా బలోపేతం చేయకుండా సాధింపగలరా? 'సబ్ కా సాత్ %ొూ% సబ్ కా వికాస్' తనని



లక్ష్యంగా చేసుకుని ప్రధాని చెబుతున్నారు. దేశ జనాభాలో సగం మంది, అంటే 70 కోట్ల మందికి ఇంకా వ్యవసాయమే జీవనాధారం. వ్యవసాయ కుటుంబాల గురించిన తాజా సర్వే ప్రకారం ఒక్కో కుటుంబం సగటు వార్షిక ఆదాయం రూ. 10,218 మాత్రమే.వారి వ్యవసాయేతర ఆదాయాలను తీసుకుంటూ పక్షంలో రోజువారీ ఆదాయం రూ. 27 మాత్రమే. అంటే, దేశంలో అత్యంత పేదవారు రైతులే అని గ్రహించాలి. ప్రభుత్వం 23 పంటలకు మద్దతు ధరలు ఉన్నాయి. వాటిలో కేవలం బియ్యం, గోధుమలు మాత్రమే నియంత్రిత మార్కెట్లు ఉన్నాయి. పత్తి, చెరకు, పప్పుధాన్యాలు పాక్షికంగా కొన్ని రాష్ట్రాలలో ఉన్నాయి. కేవలం 14% మంది రైతులకు మాత్రమే మద్దతు ధర లభిస్తున్నట్లు ప్రభుత్వం పార్లమెంట్‌లో ఇటీవల విడుదల చేసింది. అంటే 86% మంది రైతులు మార్కెట్ దయాదాక్షిణ్యాలపై, పరోక్షంగా కమీషన్ ఏజెంట్‌పై ఉన్నారు. ఈ వ్యవస్థ వారికి లాభదాయకంగా ఉంటే నేడు రైతులు వచ్చి వీధులలోకి రావాల్సి ఉంది. భారత ప్రభుత్వం 'భారత రత్న' ప్రకటించిన స్వామినాథన్ కమిటీ సిఫార్సులను అనుసరించే మద్దతు ధరను చట్టబద్ధంగా అందించాలని కోరుతున్నాను. ఆ విధంగా చేయడంతో ప్రభుత్వం చెబుతున్న మద్దతు ధర అందుబాటులో లేని 86% మంది రైతుల ఆదాయం పెరుగుతుంది.నేడు చాలామంది వితండవాదన ద్వారా రైతుల ఆదాయం పెరగడం ప్రభుత్వానికి భారం కాబోదు. దేశ ఆర్థిక వ్యవస్థ పుంజుకోవడానికి, అత్యంత బలీయంగా మారేందుకు. రైతుల కొనుగోలుశక్తి పెరిగితే అన్ని వ్యాపార రంగాలు పుంజుకుంటాయి. కేవలం జనాభాలో 4 లేదా 5 శాతంగా ఉన్న ఉద్యోగుల జీతాలను 7వ వేతన సంఘం పెంచితే వారి కొనుగోలు శక్తి పెరిగి ఆర్థికాభివృద్ధికి దారి తీస్తున్నట్లు సంబరపడిపోయాము. దేశ జనాభాలో 50 శాతం మంది రైతుల కొనుగోలు శక్తి మద్దతు ధర కారణంగా పెద్ద ఎత్తున పెరిగితే దేశ ఆర్థికాభివృద్ధి ఊహించినంత వేగవంతం కాగలదని గ్రహించాలి. మద్దతు ధరను చట్టబద్ధం చేయడంతో మన ఆర్థిక వ్యవస్థపై సానుకూల ప్రభావం చూపకుండా, ప్రభుత్వంలోని పెద్దలు, ఆర్థిక నిపుణులు, మీడియా మార్కెట్లపై ఎక్కువగా విశ్వాసం వ్యక్తం చేయడం విస్మయం కలిగిస్తోంది. లోపభూయిష్టమైన మార్కెట్ల కారణంగానే దశాబ్దాలుగా మన రైతులు ప్రపంచంలో మరే దేశంలో కనీవినీ ఎరుగనంతటి దోపిడీకి గురవుతున్నారు. రైతుల నిరసనలు కేవలం భారత్‌కు మాత్రమే పరిమితం కావని గ్రహించాలి.జనవరిలో 17 ఐరోపా దేశాల్లో రైతుల నిరసనలు కొనసాగుతున్నాయి.ఇంకా స్పెయిన్, పోలాండ్, ఇటలీ వంటి దేశాలలో కొనసాగుతున్నాయి. వారి ప్రధాన డిమాండ్ కూడా వ్యవసాయ ఉత్పత్తులకు నిర్దుష్టమైన ధర కల్పించడం. అయితే, ఐరోపా దేశాల్లో మాదిరిగా భారత రైతుల ప్రభుత్వమే తమ ఉత్పత్తులను కొనుగోలు చేయమని కోరడం లేదు. మార్కెట్లలో వ్యవసాయ ఉత్పత్తుల కొనుగోలుకు నిర్దుష్టమైన సూచికగా ఒక ధరను చట్టబద్ధంగా నిర్ణయించమని కోరుతున్నారు. వారి డిమాండ్లను సానుభూతితో పరిశీలించే ప్రయత్నం చేయకుండా వారిని దేశద్రోహులనో, తీవ్రవాదుల మద్దతుదారులనో, ప్రతిపక్షాలు వదిలిన బాణాలనో దుర్మార్గంగా నిందించడం బాధ్యత రహితమే అవుతుంది. ఈ సందర్భంగా రైతులను నిట్టనిలువుగా దోపిడీకి గురిచేస్తున్న ఈ సంస్థల సంస్థలను కాపాడేందుకు ప్రయత్నం చేస్తుందా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. రైతుల డిమాండ్లు సహజంగానే అందించే సంస్థలను కలవరానికి గురిచేస్తున్నాయి. పరిశ్రమలకు ముడి సరుకులను రైతులు సరఫరా చేయాల్సిందే. వ్యవసాయ ఉత్పత్తులకు ఎక్కువ ధరలు చెల్లిస్తే తమ లాభాలు తగ్గిపోతాయని వారు ఆందోళన చెందడం సహజమే.అందుకనే వారు రైతుల ఉద్యమం పట్ల విష ప్రచారం సాగిస్తున్నారు. వారి కుట్రలో ప్రభుత్వం, మీడియా భాగస్వామి కావడం దేశ ప్రయోజనాల దృష్ట్యా సమంజసం కాదని గ్రహించాలి. కేవలం కంపెనీల విచ్చలవిడి లాభాలను కొనసాగించడం కోసం దేశ జనాభాలో సగం మంది ఉన్న రైతులను మరింత పేదలుగా మార్చేందుకు ఒక దేశంగా సిద్ధపడాలా? రైతులు దుర్భర జీవనం సాగిస్తుంటే మనది ప్రపంచంలో ఐదో పెద్ద ఆర్థిక వ్యవస్థగా కనిపించే ప్రయోజనం ఏమిటి? ఇవే నేడు దేశం ముందున్న ప్రాథమిక ప్రశ్నలు.

# అంతరిక్ష రంగంలో ఇస్రో మరోచరిత్ర

శ్రీహరికోట, భారతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ(ఇస్రో) మరో ప్రయోగానికి శ్రీకారం చుట్టింది. శనివారం వాతావరణ ఉపగ్రహమైన ఇన్ శాట్-3డీఎస్‌ను మోసుకెళ్లే జీఎస్ఎల్వీ-ఎఫ్ 14 ఉపగ్రహ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. తిరుపతి జిల్లాలోని శ్రీహరికోట సతీష్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి శనివారం సాయంత్ర ఈ ఉపగ్రహాన్ని ప్రయోగించారు. గతంలో ప్రయోగించిన ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలకు కొనసాగింపుగానే ఈ ఇన్ శాట్-3డీఎస్ ని పంపుతున్నట్లు ఇస్రో వెల్లడించింది. శనివారం మరో సరికొత్త ప్రయోగానికి ఇస్రో శ్రీకారం చుట్టింది. ఇప్పటికే చంద్రయాన్ సిరీస్ లో ప్రయోగం చేసి.. చివరకు విజయం సాధించిన సంగతి తెలిసిందే. అలాగే సూర్యుడిపై కూడా ప్రయోగం చేసింది. అలానే తరచూ వివిధ పరిశోధనల నిమిత్తం ఇస్రో ఉపగ్రహాల ప్రయోగిస్తుంది. అలానే విదేశాలకు చెందిన ఉపగ్రహాలను కూడా మన ఇస్రో సంస్థ విజయవంతంగా ప్రయోగించింది. ఇప్పటికే విపత్తులు, వాతావరణంలో జరిగే మార్పులు, సముద్రంపై పరిశోధనలు చేసేందుకు ఇన్ శాట్ సిరీస్ లో ఉపగ్రహాలను పంపింది. తాజాగా ఇన్ శాట్-3డీఎస్ అనే మరో ఉపగ్రహాన్ని నింగిలోకి పంపింది. జీఎస్ఎల్వీ-ఎఫ్14 వాహన నౌక ద్వారా ఈ ఉపగ్రహాన్ని నింగిలోకి పంపారు. వాతావరణం మెరుగుపర్చడానికి, భూమి, సముద్రం ఉపరితలాలను పర్యవేక్షించడానికి రూపొందించారు.ఇన్ శాట్-3డీఎస్ సుమారు 2,275 కిలోల బరువు ఉంటుంది. ఇందులో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన పేలోడ్లు ఉన్నాయి. ఈ పేలోడ్లు వాతావరణ అంచనా, విపత్తు హెచ్చరికలు, భూమి, సముద్ర ఉపరితలాలపై పరిశోధన చేసి..సమాచారాన్ని పంపించనుంది. ప్రస్తుతం కక్ష్యలోని ఇన్ శాట్-3డీ, ఇన్ శాట్-3డీఆర్ ఉపగ్రహాలతో కలిసి ఇది పనిచేయనుంది. శనివారం సాయంత్రం 5.30 గంటలకు ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. ఈ ప్రయోగం మొదలైన 20 నిమిషాల తరువాత జియో సింక్రనస్ ట్రాన్స్ ఫర్ ఆర్బిట్ లో శాటి లైట్ ను ప్రవేశ పెడతారు. అనంతరం దశల వారీగా రెండు రోజుల పాటు కక్ష్యను మారుస్తారు. కాగా ఇస్రో చేపట్టిన ఇన్సాట్-3 డీఎస్ ఉపగ్రహాన్ని ప్రయోగం విజయవంతం అయిన సందర్భంగ కేంద్రమంత్రి జితేంద్రసింగ్ ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రధాని మోది ప్రోత్సాహంతోనే ఇస్రో వరుస విజయాలు సాధిస్తోంది అన్నారు. భారత శాస్త్రవేత్తలు ప్రతిభ, సామర్థ్యం పనిచేస్తున్నారని కొనియాడారు. గత ప్రభుత్వం వారికి అనుకూలంగ లేకపోవడంతో పురోగతి సాధించలేకపోయింది అన్నారు. ప్రైవేట్ మార్గాలతో పెరుగుతున్న పెట్టుబడులే కాక అమెరిక, రష్యా వంటి దేశాలకు ఉపగ్రహాలను అందించడంతో ఆదాయం పెరుగుతుందన్నారు. 2019లో కేవలం ఒక స్పేస్ స్టార్టప్ నుంచి ఇప్పుడు 190 కంపెనీలకు పెరిగాయని పేర్కొన్నారు. దాదాపు రూ. 1000 కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఇస్రో పొందుతుందని తెలిపారు. ఇతర దేశాల శాటిలైట్లను ప్రయోగించి రూ. 4,000 కోట్లకు పైగా ఇస్రో సంపాదించినట్లు కేంద్ర మంత్రి వెల్లడించారు.2025లో అంతరిక్షంలోకి పంపేందుకు రోబోలు సిద్ధంగా ఉన్నాట్లు తెలిపారు. 2047లో ప్రతిష్టాత్మకమైన 'డీప్ సీ మిషన్'ను హిమాలయ, సముద్రయాన్ వంటి మిషన్ల ద్వారా హిందూ మహాసముద్రం నుంచి ఖనిజాలను వెలికితీసే ప్రణాళికల చేపట్లే అవకాశం ఉన్నట్లు వెల్లడించారు.

## తెలంగాణలో 12 మంది అడిషనల్ ఎస్పీల బదిలీ

హైదరాబాద్,తెలంగాణ పోలీసు శాఖలో బదిలీలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే భారీగా డీఎస్పీలు, ఏఎస్పీలను బదిలీ చేసిన రాష్ట్ర ప్రభుత్వం తాజాగా మరో 12 మంది అడిషనల్ ఎస్పీలకు స్థానచలనం కలిగించింది. ఈ మేరకు డీజీపీ రవిగుప్తా శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వుల ప్రకారం.. నిజామాబాద్ అడిషనల్ డీసీపీగా ఎస్ రమేశ్, ఆదిలాబాద్ అడిషనల్ ఎస్పీగా సురేందర్ రావు, హైదరాబాద్ ట్రాఫిక్-3 అడిషనల్ డీసీపీగా రామారావు, సైబరాబాద్ క్రైమ్ అడిషనల్ డీసీపీగా శ్రీనివాసులు, మెదక్ అడిషనల్ ఎస్పీగా రెహ్మాన్,

# జీవధార కాళేశ్వరం..

హైదరాబాద్,ఉమ్మడి ఏపీలో గోదావరిపై నిర్మాణం జరిగింది ఒకే ఒక్క భారీ ప్రాజెక్టు శ్రీరాంసాగర్. ఉత్తర తెలంగాణ వరప్రదాయిని అంటూ ఉమ్మడిపాలకులు ఊదరగొట్టినా ఆచరణలో మాత్రం దుఃఖదాయినిగా మిగిలిపోయిందనేది చేదు వాస్తవం. శ్రీరాంసాగర్ పరిస్థితి చూసుక మురువ.. చెప్పుక ఏడువ అన్నట్టుగా తయారైంది. 112 టీసీల నిల్వ సామర్థ్యంతో జలాశయాన్ని నిర్మించి, 196 టీఎంసీలను వినియోగించుకునేలా రూపకల్పన చేస్తే ప్రాజెక్టును ప్రారంభించేనాటికే ప్రధాన జలశయం సామర్థ్యం 12 టీఎంసీలు తగ్గాయి. కాలువలన్నీ పూర్తయ్యేసరికి మరో 10 టీసీల సామర్థ్యం తగ్గింది. ఇక ఎస్సారెస్పీ స్టేజ్ 1లో అంటే ఎల్ఎండీకి ఎగువన అంటే ఎస్సారెస్పీ నుంచి కాకతీయ కాలువ 0-146 ప్రాంతాల వరకు 4,62,920 ఎకరాలు, దిగువన అంటే కాకతీయ కెనాల్ 146-284 ప్రాంతం వరకు 5,05,720 ఎకరాలు మొత్తంగా 9,68,640 ఎకరాల ఆయకట్టుకు నీరందించాల్సి ఉంది. అందులో 1/3 తరి, 2/3 మెట్టపంటలకు నీరిందించేలా ప్రాజెక్టును డిజైన్ చేశారు. కానీ ఉమ్మడి పాలనలో ఏనాడు కూడా స్టేజ్ 1లో మొత్తం ఆయకట్టులో రెండొంతుల ఆయకట్టుకు నీరందించిన దాఖలాల్లేవు. ప్రాజెక్టు చరిత్రలో వానకాలం, యాసంగి కలిపినా మొత్తంగా 9 లక్షలు దాటలేదంటే ప్రాజెక్టు దుస్థితిని అర్థం చేసుకోవచ్చు.అయినప్పటికీ ఉమ్మడి రాష్ట్రంలో దిద్దుబాటు చర్యలు చేపట్టారా? అంటే అదీ లేదు. పైగా మూలుగుతున్న నక్కపై తాటిపండు పడ్డట్టు ఉన్న ఆయకట్టుకే దిక్కులేని ఎస్సారెస్పీని ఆధారంగా చేసుకొని మరిన్ని ప్రాజెక్టులు వచ్చాయి. ఎస్సారెస్పీ మొదటి దశ ఆయకట్టుకే దిక్కు లేదంటే 1984లో ఎస్సారెస్పీ రెండో దశకు నాటి ప్రధాని ఇందిరాగాంధీ, ఎన్టీఆర్ శంకుస్థాపన చేశారు. కాకతీయ కాలువను 28 నుండి 347 కిలోమీటరుకు విస్తరణ విస్తరించింది. ఆ తర్వాత అది మూసీలో కలుస్తుంది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు రెండు పర్యాయాలు 1996, 2002లో శంకుస్థాపన చేశారు. అయినా రాష్ట్ర ఏర్పాటు పనులు పూర్తికాలేదు. మరోవైపు కాలువలు సైతం నీళ్ల ఇవ్వకుండానే శిథిలావస్థకు చేరుకున్నాయి. అంతర్రాష్ట్ర ఒప్పందంలోని లోపంతో కాలువలు సిద్ధమయ్యే సమయానికి ఎగువన మహారాష్ట్ర బాబ్లీ సహా ఇబ్బడిముబ్బడిగా ప్రాజెక్టులు కట్టడంతో అసలు జలాశయంలోకి వరద రావడమే తగ్గింది. ఆ తర్వాత కాలువల నిర్వహణ లేక, నిర్మాణ లోపాలతో కాలువలన్నీ శిథిలావస్థకు చేరాయి. దీంతో అడపాదడపా వరద వచ్చిన కాలువల్లో నీళ్లు పారే పరిస్థితి లేక ప్రాజెక్టు కింద ఉన్న 14 లక్షల ఎకరాల ఆయకట్టు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది.

కాళేశ్వరం ప్రాజెక్టుతో కొత్త చరిత్ర

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు ప్రతిపాదిత లక్ష్యాన్ని నెరవేర్చడమే కాదు, ఆయకట్టుకు శాశ్వత భరోసా కల్పించింది కాళేశ్వరం ప్రాజెక్టునే. శ్రీరాంసాగర్‌లో నిల్వ సామర్థ్యం 112 నుంచి 90 టీఎంసీల దిగువకు తగ్గడంతో పాటు మహారాష్ట్ర నుంచి ప్రవాహాలు తగ్గిపోయాయి. గత 38 ఏండ్ల వరద అంచనా దాదాపు 25 ఏండ్లు (66 %) కరువు, 13 ఏండ్లు 34 శాతం మాత్రమే వరద వచ్చిందంటే ప్రాజెక్టు పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ఎత్తిపోతల పథకం ద్వారా ఆయకట్టుకు నీటి ఢోకా లేకుండా ఉండేలా ఎస్సారెస్పీని నేడు సిద్ధం చేశారు. దాదాపు రూ.2వేల కోట్లతో ఎస్సారెస్పీ పునరుజ్జీవ కార్యక్రమాన్ని చేపట్టి పూర్తి చేశారు. ఎస్సారెస్పీకి తగినంత వరద రానిరోజుల్లో కాళేశ్వరంలో భాగంగా వరద కాలువ నుంచి శ్రీరాజరాజేశ్వర జలాశయానికి తరలించే ప్రాణహిత జలాల్ని పునర్జీవ పథకం ద్వారా వెనక్కి పంపింగ్ చేసి శ్రీరాంసాగర్ జలాశయంలో పోసేలా ప్రాజెక్టు రూపొందించారు. కాళేశ్వరం అందుబాటులోకి వచ్చే సమయానికి పునర్జీవ నిక్షేపణ కూడా రెండు దశల ఎత్తిపోతలకు సిద్ధం చేశారు. దీనితో శ్రీ రాంసాగర్‌పై భారం గురించి తగ్గుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితంగా ఎస్సారెస్పీ నేడు గత లక్ష్యాలను చేరుకోవడమేగాక, కొత్త చరిత్రను లిఖిస్తున్నది. వరదాయిని పేరును సార్థకం చేసుకుంటున్నది.

వరదకాలువకు, మిడ్‌మానేరుకు ప్రాణాధారం

వరద రావడం తగ్గిపోతున్నా ఎస్సారెస్పీపై 1990లో ఎస్సారెస్పీ వరద కాలువకు శ్రీకారం చుట్టారు. మొత్తంగా 22 టీఎంసీలతో 2,20,000ఎకరాలకు సాగునీరివ్వాలని ప్రణాళిక సిద్ధం చేశారు. అందులో మొదటగా ఎస్సారెస్పీ వద్ద ముప్కాల్ నుంచి హెడ్ రెగ్యులేటర్ ద్వారా వరదనీటిని 43.30 గ్రావిటీ ద్వారా కోనరావుపేట పెద్దవాగుకు తరలించాలి. పెద్దవాగుపై కోరుట్ల వద్ద రిజర్వాయర్ నిర్మించాలి. అక్కడి నుంచి 66.45 దూరంలో మాన్వాడ సమీపంలోని మిడ్‌మానేర్‌కు తరలించాలి. అక్కడ రిజర్వాయర్ నిర్మించాలి. మిడ్‌మానేరు నుంచి ఎత్తిపోతల ద్వారా 63.34 దూరంలో గౌరవెల్లి గ్రామ సమీపాన సర్వీస్ రిజర్వాయర్‌కు తరలించాలి. గ్రావిటీ ద్వారా 125 దూరంలో ఆలేరుకు తరలించాలి. నాటి పాలకులు వరద కాలువ తవ్వారు.. కానీ అన్నీ మరిచారు. ఎగువ నుంచి వరద వస్తే తప్ప ప్రాజెక్టుకు మనుగడ లేదు. తెలంగాణ ఏర్పాటుకు మధ్యమానేరు, తోటపల్లి, గౌరవెల్లి రిజర్వాయర్లకు శంకుస్థాపన చేసిన పనులు పూర్తి కాలేదు. ఇవీగాక తెలంగాణ ఏర్పడేనాటికి 44 ఏండ్లలో 28.48 శాతం నీటి నిల్వ సామర్థ్యం తగ్గిపోయి, మహారాష్ట్ర బాబ్లీ, ఇతర ప్రాజెక్టులు నిర్మించి గోదావరిని దిగ్బంధించడంతో వరద మార్గం మూసుకుపోయింది. దీనితో వరద ఆధారంగా నిర్మించిన వరద కాల్వ ప్రాజెక్టే ప్రశ్నార్థకంగా మారిన దుస్థితి. కానీ కాళేశ్వరం ప్రాజెక్టుతో వరద కాలువను అనుసంధానించడంతో అది ఇప్పుడు జీవధారగా మారింది.

# ఉగ్రదాడుల నుంచి గుణపాఠం నేర్వాలి

న్యూఢిల్లీ,పుల్వామా ఉగ్రదాడి జరిగి ఐదేళ్లు కావస్తోంది. అయినా పాకిస్థాన్ ఉగ్రవాదుల కార్ఖానాలను మూసేయడం లేదు. కొత్త ప్రభుత్వం అయినా ఉగ్రమూకకు అండగా నిల్వకుండా చూసుకోవాల్సి ఉంది. అంతర్జాతీయంగా అభాసు పాలవుతున్నా తన కుత్సితాలను పాకిస్తాన్ వదులు కోవడం లేదు. నాలుగేళ్ల క్రితం 2019 ఫిబ్రవరి 14న భారత సైనికులను లక్ష్యంగా చేసుకుని కశ్మీర్‌లోని పుల్వామా వద్ద పాక్‌కు చెందిన జైషే మహమ్మద్ ఉగ్రవాదులు జరిపిన ఆత్మాహుతి దాడిలో 40 మంది జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. జమ్మూ నుంచి సైనికులు శ్రీనగర్‌కు వెళ్తుండగా ముష్కరులు మాటువేసి మరి ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ నెత్తుటి మరకకు నేటితో మూడేళ్లు పూర్తయ్యాయి. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో అమరులైన జవాన్లకు దేశమంతా అశ్రునివాళులు అర్పించింది. ఈ ఘాతుకానికి పాల్పడిన పాక్ ఉగ్రమూకలకు భారత సైన్యం సర్జికల్ స్టైక్స్ర రూపంలో గుణపాఠం చెప్పింది. అయితే మూడేళ్లు గడిచిన కూడా ఆ భయంకర సంఘటన అందరినీ కదిలించింది వేస్తోంది.'2019లో పుల్వామా దాడిలో అమరులైనవారందరి సేవలు ఎప్పటికీ గుర్తుంచుకుంటాం. జవాన్ల ధైర్య సాహసాలు ప్రతి భారతీయుడికి స్ఫూర్తిగా నిలుస్తాయి' అంటూ జవాన్లకు ఏటా నివాళి అర్పిస్తున్నాం. పాకిస్తానీ టెర్రరిస్టు గ్రూప్ జైషే మహమూద్ కు చెందిన సూసైడ్ బాంబర్ కారులో ఐఈడీతో దూసుకొచ్చి సీఆర్పీఎఫ్ జవాన్లు వెళ్తున్న బస్సును ఢీకొట్టాడు. అవంతిపుర దగ్గర జమ్మూ శ్రీనగర్ నేషనల్ హైవేపై జరిగిన ఘటనలో 76వ బెటాలియన్ కు చెందిన 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వెళ్తున్న బస్సును.. 300 కేజీల పేలుడు పదార్థాలతో నిండి ఉన్న కారుతో ఓ సూసైడ్ బాంబర్ ఢీకొట్టాడు. దీంతో బస్సులో ఉన్న 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు అమరులయ్యారు.

# రిజర్వు టీడీపీలో తెగని సీట్ల పంచాయితీ

జంగారెడ్డిగూడెం :ఏలూరు జిల్లా లో పోలవరం (ఎస్టీ),చింతలపూడి (ఎస్సీ) రిజర్వుడు స్థానాల్లో అభ్యర్థుల ఎంపికపై ప్రధాన ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం తమ నిర్ణయాన్ని రిజర్వు చేసింది. ఈ తీర్పును పసుపు సేన అధిష్టానం ఎప్పుడు వెల్లడిస్తుందో అర్థం కాని స్థితిలో టీడీపీ సీనియర్లలో ఆందోళన నెలకొందంటే అతిశయోక్తి కాదు.ఇది తమ విజయావకాశాలపై ప్రభావంచూపుతుందని తెలుగుతమ్ముళ్లు తెగ ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నియోజకవర్గాలున్న ఏలూరు పార్లమెంట్ టికెట్ విషయం లోను స్పష్టత లేకపోవడం కూడాచర్చనీయాంశంగామారింది. ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల ఎంపిక కూడా పూర్తి చేసిపరిచయ కార్యక్రమాలతో వైసీపీ వేగం పెంచింది.నోటిఫికేషన్నాటికి అభ్యర్థులు నియోజకవర్గంలో అందరికీతెలిసి ఉండాలనే వ్యూహందీనికి వెనుక కనిపిస్తోంది. కాగా టీడీపీ ,జనసేనతోపాటుకొత్తగా బీజేపీతోపొత్తులు సంగతి తేలక పోవడతో ఈ అనిశ్చితి వాతావరణానికి కారణంకావటంతో.. అధికార పార్టీకి ఇది కలసి వచ్చే అంశం అని సర్వత్ర భావిస్తున్నారు.

వైసీపీ దూకుడే దూకుడు !

ప్రతి పక్షాల నుంచి ఎన్ని ఆరోపణలు ఎదుర్కొంటున్నప్పటికీ అధికార వైసీపీ మాత్రం విడతల వారీగా అభ్యర్థులను ప్రకటిస్తూ దూసుకుపోతున్న నేపథ్యంలో కనీసం స్థాయిలో అభ్యర్థులను నిర్ణయించలేని గందరగోళం లో తెలుగుదేశం, జనసేన కొట్టు మిట్టాడటం చర్చకు అవకాశమిస్తోంది. బీజేపీతో కలసి వెళ్లాలని ఇరు పార్టీలు నిర్ణయించుకోవడం వల్లే ఈ జాప్యం అని అర్థం అవుతోంది.తెలుగుదేశం ఒంటరిగా పోటీ చేసే అవకాశం లేదు. జనసేన ఎలాగూ తమ పొత్తిళ్లలో బిడ్డే.. కాబట్టి తమతో ఆటాడు కుంటున్నట్టు టీడీపీ సీనియర్లు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యమైన స్థానాలు పొత్తులో భాగంగా తమకే కావాలని మెలిక పెట్టడం కూడా తమ బలహీనతను ఆసరాగా చేసుకొనేనని ఆవేదన చెందుతున్నారు.

జనసేనకే పోలవరం ?

జాతీయ ప్రాజెక్టు పోలవరం నిర్మాణం దృష్ట్యా పోలవరం సీటు విషయంలో టీడీపీ,జనసేన నేతలు ఈ సీటు తమకు కావాలంటే తమకు కావాలని పంతం తో ఉన్నారు.ఎట్టి పరిస్థితి లోను పోలవరం వదులు కోవడాని తాము సిద్ధంగా లేము..అవసరం అయితే చింతలపూడి తీసుకోమని టీడీపీ స్థానిక నేతలు చెబుతున్నారు. కానీ జనసైనికులు తమకు పట్టున్న స్థానం, కేడర్ కలిగిన పోలవరం ఇచ్చి తీరాలని కోరుతున్నారు.బీజేపీ సైతం ఇదే కోరుతోంది. పైగా గతం లో ప్రజారాజ్యం పార్టీకి ఇక్కడ భారీగా దాదాపు32 వేల ఓట్లు వచ్చినట్టు గుర్తు చేస్తున్నారు.అంతే కాక పోలవరం టికెట్ కోసం తెలుగుదేశం పార్టీ లోను వర్గ పోరు తారాస్థాయికి చేరుకుంది. గత ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి బొరగం శ్రీనివాసులు టీడీపీ కన్వీనర్ గా ఉన్నారు. ఆయనదే సీటు అను కోగా మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు ఆకస్మికంగా తెరమీదకు వచ్చారు. ఎలాగో లోకేష్ ప్రాపకం సంపాదించిన శ్రీనివాసరావు టికెట్ నాదే నని ధీమాగా లోపాయికారి ప్రచారం లో ఉన్నారు.ఈ లోగా వైసీపీ సిట్టింగ్ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు సతీమణి రాజ్యలక్ష్మి నిఅభ్యర్థినిగా బరిలోకి దించారు. దీనితో తెలుగుదేశం లో కొత్త వాదం తెచ్చారు. దివంగత శాసన సభ్యుడు పూనెం సింగన్న దొర కోడలు చంద్రకళ పేరు పరిశీలిస్తున్నట్టు ప్రచారం చేస్తున్నారు .దీనితో కేడరంతా ఏమి జరుగుతోందోనని ఆసక్తి చూస్తున్నారు.

చింతలపూడి లో మూడు ముక్కలాట

– వర్గ రాజకీయాలకు చిరునామా గా పేరున్న చింతలపూడి పేరుకు ఎస్సీ స్థానం కానీ.. ఇక్కడ పెత్తనం “దొరల”దే రాజ్యం. .ఈ సంగతి స్థానికంగా తెలిసిందే సిట్టింగ్ ఎమ్మెల్యే వీఆర్ ఎలీజా దీన్ని మరింతగా ప్రాచుర్యం లోకి తెచ్చారు.వైసీపీ అధిష్టానం తెగించి సిట్టింగ్ స్థానంలో కొత్త అభ్యర్థి విజయరాజును పోటీలో దించిందని ఎలీజా వర్గం ప్రచారం చేస్తున్నా%ా%. విజయరాజు మాత్రం ప్రచారం లో దూసుకుపోతున్నారు. తెలుగుదేశం పార్టీలో అనేకమంది పేర్లు తెరమీదకు వచ్చినా కడకు ముగ్గురిని చంద్రబాబు లెక్కలోకి తీసుకున్నారు. ఎన్నికల ఖర్చు పై అభ్యర్థల మద్య బాబు పోటీ పెట్టారని ప్రచారం జరుగుతోంది.అందులో మాల సామాజిక వర్గంలో బొమ్మాజీ అనిల్మందున్నారని ఆయనకే టికెట్ అని ఇటీవల వరకు అంతా భావించారు.

–నూతన సంవత్సర వేడుకలనూ సీనియర్లతో ఆయనతో సెలబ్రేట్ చేసుకున్నారు. తాజాగా ఈ కుల సమీకరణ నేపథ్యంలో మాదిగ అభ్యర్థికి టికెట్ ఇవ్వాలని నిర్ణయించారని గత రెండురోజుల గా చర్చ జరుగుతోంది.ఆ సామాజిక వర్గానికి చెందిన సొంగా రోషన్ కుమార్,ఆకుమర్తి రామారావు పేర్లు మళ్ళీ తెరమీదకు తెచ్చారు.రోషన్ కుమార్ పేరుదాదాపు ఖరారు అయినట్టు ఆయన అభిమానులు చెబుతున్నారు.

– ఈ విధంగాచింతలపూడి లో అభ్యర్థులు వేట మూడు ముక్కలుగా సాగుతోంది.మధ్యలో మాజీ ఎమ్మెల్యే పీతల సుజాత పేరు కూడా తెరమీదకు తెచ్చారు. రోజులు గడుస్తున్నా ఎవరి పేరు ఖరారు చేయకుండా గతంలో లోకేష్ యువగళం,ఇటీవల చంద్రబాబు రా కదలిరా.. కార్యక్రమాలను ఈ ఔత్సాహిక అభ్యర్థులే నిర్వహించటం కొసమెరుపు.

# కుర్చీకా ప్లాన్ ..కారు, కమలం దోస్తానా?

హైదరాబాద్, రాజకీయాలంటేనే అవసరాలు.. అవసరాల ఆధారంగానే రాజకీయాలు నడుస్తాయి. రాజకీయ పార్టీలు సేవ చేసే మఠాలు కాదు కాబట్టి.. వారి ప్రయోజనాలకు అనుగుణంగానే అడుగులు వేస్తాయి. ఇందులో ఏ రాజకీయ పార్టీ కూడా సుద్ధ పూస కాదు. అధికారం కోసం పొత్తు పెట్టుకుంటాయి. అదే అధికారం కోసం పొత్తును తెంచుకుంటాయి. విలువలు, వంకాయలు అని వెతకాల్సిన పనిలేదు.. అయితే ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో ఒక ఆసక్తికరమైన రాజకీయ పొత్తు చర్చల్లో ఉంది. అది ముడి పడుతుందా? విడిపోతుందా? అనేది పక్కన పెడితే ప్రస్తుతానికైతే ఆసక్తికరమైన చర్చకు దారితీస్తోంది.

బీఆర్ఎస్, బీజేపీ పోటీపై గుసగుసలు

త్వరలో జరిగే లోక్‌సభ ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కలిసి పోటీ చేస్తాయా? రెండు పార్టీల ఉమ్మడి శత్రువు కాంగ్రెస్ పార్టీని ఎదుర్కోవాలంటే కలయిక తప్పదా? రాజకీయంగా వైరుధ్యాలు ఉన్నప్పటికీ..ఈ ఎన్నికల్లో వాటిని పక్కన పెట్టాలనే నిర్ణయానికి వచ్చారా? అంటే దీనికి అవును అనే సమాధానాలు ఢిల్లీ వర్గాల నుంచి వస్తున్నాయి. ఈ పార్లమెంటు ఎన్నికల్లో భారత రాష్ట్ర సమితి, భారతీయ జనతా పార్టీ కలిసి పోతాయని రెండు రోజులుగా విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అయితే ఈ ప్రచారంపై అటు కారు, ఇటు కమలం పార్టీ నాయకులు స్పందించలేదు. కానీ బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ బరస్ట్ అయ్యారు.“భారత రాష్ట్ర సమితితో మెడకాయ మీద తలకాయ ఉన్న వాడెవడైనా పొత్తు పెట్టుకోడు” అని కీలక వ్యాఖ్యలు చేశారు. బండి మాటలను లైట్ తీస్కుంటున్న బీజేపీఅయితే.. బండి సంజయ్ చేసిన వ్యాఖ్యలు పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డిపై ఉన్న అసంతృప్తి వల్లే అని ప్రచారం కూడా ఉంది. మరోవైపు భారత రాష్ట్ర సమితిని ఎట్టి పరిస్థితుల్లో ఎన్డీఏలో తెచ్చుకోబోమని స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చెప్పారని బండి సంజయ్ అంటున్నారు. అయితే బండి సంజయ్ మాటలు విన్న చాలా మంది తేలిగ్గా తీసుకుంటున్నారు. ఎందుకంటే రాజకీయాలలో ఎప్పటి మాటలు అప్పుడే ఉంటాయి.బండి సంజయ్ భారత రాష్ట్ర సమితి తో గురించి మాట్లాడినప్పుడు మాజీ మంత్రి మల్లారెడ్డి మరోరకంగా వ్యాఖ్యానించారు. బండి సంజయ్ వల్ల అయ్యేది, పోయేది ఏదీ లేదన్నారు. ఎటువంటి పొత్తులు లేకపోయినా మల్కాజ్ గిరి పార్లమెంటు స్థానం నుంచి తన కుమారుడు పోటీ చేస్తాడని మల్లారెడ్డి ప్రకటించారు.మల్లన్న మాటలు.. అసలు మర్మం ఏంటో..బీఆర్ ఎస్ కీలక నేత మల్లారెడ్డి బీజేపీతో పొత్తును ఖండించలేదు. పైగా పై స్థాయిలో చర్చలు జరుగుతున్నాయి అనే సంకేతాలు ఇచ్చారు.భారత రాష్ట్ర సమితి అధిష్టానం నుంచి ఎటువంటి సంకేతం లేకుండా మల్లారెడ్డి అలాంటి మాటలు




మాట్లాడారనుకోవడానికి లేదు. మరోవైపు బీజేపీతో పొత్తు పెట్టుకుంటే ఎలా ఉ ంటుంది అనే విషయాన్ని భారత రాష్ట్ర సమితి నాయకులను కేసీఆర్ అడిగి తెలుసుకున్నట్టు ప్రచారం జరుగుతోంది. మరో వైపు ఢిల్లీ స్థాయిలో పొత్తులకు సంబంధించి చర్చలు నడుస్తున్నట్టు సమాచారం. ప్రస్తుత సర్వే నివేదికల ఆధారంగా ఈసారి జరిగే పార్లమెంట్ ఎన్నికల్లోనూ బిజెపి అధికారంలోకి వస్తుందని సంకేతాలు వినిపిస్తున్నాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ఇవే చివరి ఎన్నికలు కావడంతో ఉన్న 400కు మించి పార్లమెంటు స్థానాలు గెలుచుకోవాలని ఆయన భావిస్తున్నారు. ఎన్డీఏ బలోపేతానికి మోదీ చర్చలు..ఇందిరా గాంధీ హయాంలో తప్ప ఇంతవరకు దేశంలో ఏ రాజకీయ పార్టీకి ఆ స్థాయిలో పార్లమెంటు స్థానాలు రాలేదు. ఈ ఘనతపై దృష్టి సారించిన నరేంద్ర మోదీ కాంగ్రెస్ మినహా దేశంలోని అన్ని ప్రతిపక్ష పార్టీలను ఎన్డీఏలో చేర్చుకోవాలని భావిస్తున్నట్టు సమాచారం. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా కూడా ఇలాంటి వ్యాఖ్యలను చేశారు. అరవైపు తెలంగాణ రాష్ట్రంలో భారత రాష్ట్ర సమితి పరిస్థితి బాగోలేదు. పార్లమెంట్ ఎన్నికలకు ముందు కీలక నాయకులు మొత్తం కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారు. కొన్ని కొన్ని పార్లమెంటు స్థానాల్లో పోటీ చేసేందుకు అభ్యర్థులు కూడా ముందుకు రావడం లేదు. అలాంటప్పుడు కాంగ్రెస్ పార్టీని నిలువరించాలంటే బిజెపి సపోర్ట్ తీసుకోవాలని కేసిఆర్ భావిస్తున్నట్టు సమాచారం. ఇండియా కూటమి కూడా అంత బలంగా లేనందున బిజెపితో పొత్తు పెట్టుకోవడం తప్ప వేరే మార్గం లేదని కేసీఆర్ యోచిస్తున్నట్టు తెలుస్తోంది. అయితే ఈ పొత్తుకు సంబంధించి ఢిల్లీ స్థాయిలో చర్చలు జరుగుతున్న నేపథ్యంలో.. కారు, కమలం మధ్య ముడిపడేందుకే ఎక్కువ అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. జరుగుతున్న పరిణామాలు కూడా వాటినే నిజం చేస్తున్నాయి.

# మహిళలకు శుభవార్త.. అదేంటంటే..?


హైదరాబాద్,డ్వాక్రా మహిళలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా నిలిపివేసినటువంటి డ్వాక్రా మహిళలకు రుణాలను తిరిగి ప్రారంభిస్తామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు. భద్రాచలంలోని ఐటీడీఏ కార్యాలయంలో జరిగిన పాలకమండలి సమావేశంలో డిప్యూటీ సీఎంతో పాటు మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు.ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్, ములుగు జిల్లాల ప్రజాప్రతినిధులు హాజరయ్యారు. ఐటీడీఏ పరిధిలోని గిరిజనుల అభివృద్ధి కార్యాచరణపై చర్చించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. గత నాలుగేళ్లుగా ఐటీడీఏలో పాలకమండలి సమావేశం జరగలేద˘న్నారు. ఇప్పటి నుంచి ప్రతి 3 నెలలకు ఒకసారి సమావేశం నిర్వహిస్తామని పేర్కొన్నారు. భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయం సాక్షిగా డ్వాక్రా మహిళలకు తీపి కబురు చెబుతున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. ఇప్పటికే మహిళలకు పెద్దపీట వేసి ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించామన్నారు. త్వరలో డ్వాక్రా మహిళలందరికీ వడ్డీలేని రుణాలు అందిస్తామన్నారు. చాలా కాలం నుంచి నెలనెలా జీతాలు రాక ఇబ్బందులు పడుతున్నామని ఆశా వర్కర్లు తన



దృష్టికి తెచ్చారన్నారు. వారికి జీతాలు అందే విధంగా కృషి చేస్తా భట్టి హామీ ఇచ్చారు.

# హైదరాబాద్ అభివృద్ధి...
# ఆ సీఎంలపై రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు..





హైదరాబాద్,తెలంగాణ రాజధాని హైదరాబాద్ డెవలప్ మెంట్ పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. హైదరాబాద్ నానక్‌రామ్‌గూడలో తెలంగాణ స్టేట్ ఫైర్ సర్వీసెస్ హెడ్ క్వార్టర్స్ భవన ప్రారంభోత్సవంలో పాల్గొన్న సీఎం .. గత 30 ఏళ్లలో నగరం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. గతంలో ముఖ్యమంత్రులుగా పనిచేసిన వారి కృషిని గుర్తు చేశారు. మాజీ ముఖ్యమంత్రులు నారా చంద్రబాబు నాయుడు, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కేసీఆర్ హైదరాబాద్ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. అప్పటి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను కొనసాగిస్తామన్నారు. రాజకీయాలకు అతీతంగా తమ ప్రభుత్వం ముందుకు కెళుతుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.హైదరాబాద్‌కు ఔటర్ రింగ్ రోడ్డును చంద్రబాబు హయాంలో ప్రతిపాదించారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. రీజనల్ రింగ్ రోడ్డును త్వరలోనే పూర్తి చేస్తామని చెప్పారు. రింగ్ రోడ్డు చుట్టూ ట్రైన్ సౌకర్యం కూడా కల్పిస్తామని తెలిపారు. హైదరాబాద్‌తో తెలంగాణ మొత్తం అభివృద్ధి చెందేలా 2050 మెగా మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశామన్నారు.అర్బన్, సెమీ అర్బన్, రూరల్ ప్రాంతాలుగా విభజించి హైదరబాద్ ను అభివృద్ధి చేస్తామని రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. ఫార్మా సిటీ నిర్మాణంపై వస్తున్న విమర్శలకు సమాధానం చెప్పారు. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ పక్కన డ్రగ్స్ తయారీ కంపెనీలు ఉండటం కరెక్ట్ కాదన్నారు. ఫార్మా కంపెనీలను సిటీలో కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నామని తెలిపారు. 10 నుంచి 15 గ్రామాల్లో ఫార్మా పరిశ్రమలు నిర్మించేలా చూస్తున్నామన్నారు. ఒకే చోట 25 వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు ఏర్పాటు చేస్తే నగరంలో పొల్యూషన్ పెరుగుతుందన్నారు.నిర్మాణ సంస్థలతో చర్చిస్తామని రేవంత్ రెడ్డి తెలిపారు. తామే మేధావులమని భావించి నిర్ణయాలు తీసుకోబోమని తేల్చిచెప్పారు. అలా నిర్ణయాలు తీసుకుంటే మేడిగడ్డ బ్యారేజ్ పరిస్థితులు వస్తాయని హెచ్చరించారు. పాలనపై తనకు కొంత సమయం కావాలని కోరారు. అధికారులు అవగాహన లేకుండా అనుమతులు ఇస్తే.. మాజీ హెచ్ఎండీఏ డైరెక్టర్ బాలకృష్ణ పరిస్థితి వస్తుందని వార్నింగ్ ఇచ్చారు.అవుటర్ రింగ్ రోడ్డు సమీపంలోని అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. 25 వేల ఎకరాల్లో హెల్త్, స్పోర్ట్స్, కాలుష్య రహిత పరిశ్రమలతోసిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. మెట్రో విస్తరణ చేపడతామని హామీ ఇచ్చారు.

### గుల్జార్, జగద్గురు రాంభద్రాచార్యలకు జ్ఞానపీఠ్ అవార్డు

న్యూఢిల్లీ,2023కి గానూ ప్రముఖ ఉర్దూ కవి గుల్జార్, సంస్కృత పండితుడు జగద్గురు రాంభద్రాచార్యలకు 58వ జ్ఞానపీఠ్ అవార్డులను కమిటీ శనివారం ప్రకటించింది. గుల్జార్ హిందీ సినిమాల్లో సినీగేయ రచయితగా ప్రసిద్ధి చెందారు. ప్రస్తుతం ఉన్న ప్రసిద్ధ ఉర్దూ కవుల్లో ఒకరిగా ఉన్నారు. అంతకుముందు గుల్జార్‌కి 2002లో ఉర్దూ సాహిత్య అకాడమీ అవార్డు, 2013లో దాదాసాహెబ్ ఫాల్కే

# ఢిల్లీ ఏపీ భవన్‌లో ఎవరి వాటా ఎంత?



హైదరాబాద్,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగి పదేళ్లు కావస్తున్నా.. ఏపీ, తెలంగాణ మధ్య ఆస్తుల విభజన పూర్తి కాలేదు. ఏపీ 17 వేల కోట్ల బాకీ వుందని తెలంగాణా ప్రభుత్వం చెబుతుంటే, 6 వేల కోట్ల బకాయి తెలంగాణ నుంచి రావాల్సి వుందని ఏపీ ప్రభుత్వం చెబుతోంది. ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ, తెలంగాణ ఆస్తుల వ్యవహారం కొలిక్కి రాలేదు. ఇప్పుడు ఏపీ ఎన్నికల వేళ రెండు రాష్ట్రాల ఆస్తుల పంపిణీలో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆస్తుల పంపకాల ప్రతిపాదనలకు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలు అంగీకారం తెలపడంతో సుగమమయింది. దీంతో ఢిల్లీలో ఉ భయ తెలుగు రాష్ట్రాల మధ్య ఆస్తుల పంపిణీ కున్న అడ్డంకులు దాదాపుగా తొలగిపోయాయనే చెప్పవచ్చు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు దేశ రాజధాని ఢిల్లీలో ఏపీ భవన్ సహా భూములు, భవనాలు దాదాపు రూ 10 వేల కోట్ల విలువైన ఆస్తులు ఉన్నాయి. ఇందులో గోదావరి బ్లాక్, శబరి బ్లాక్, నర్సింగ్ హాస్టల్, పటౌడీ హౌస్ ఉన్నాయి. ఉమ్మడి రాష్ట్రానికి వెలుపల ఉండే ఆస్తులను రెండు తెలుగు రాష్ట్రాలు 58:42 నిష్పత్తిలో పంచుకోవాలని రాష్ట్ర విభజన చట్టంలో పొందుపరిచారు. ఫలితంగా పదేళ్లుగా సాగుతున్న ఆస్తుల పంపకం వ్యవహారం ఇప్పుడు కొలిక్కివచ్చింది.

ఆస్థుల పంపకం ఇలా..

మొత్తం 19.781 ఎకరాల్లో ఉన్న ఏపీ భవన్ ఆస్తుల్లో..ఆంధ్రప్రదేశ్‌కు 11,356 ఎకరాలు, తెలంగాణకు 8,245 ఎకరాలు కేటాయింపునకు రెండు రాష్ట్రాలు అంగీకరించాయి. గోదావరి బ్లాక్‌లోని 4.315 ఎకరాలు, శబరి బ్లాక్‌లోని ఇన్నర్ రోడ్స్, ఆక్రమణకు గురైన ప్రాంతంలో నివాసముంటున్న 0.512 ఎకరం, నర్సింగ్ హాస్టల్‌లో ఉన్న 3.359 ఎకరాలు, పటౌడీ హౌస్‌లోని 2.396 ఎకరాలు ఏపీకి కేటాయించాలనే ప్రతిపాదన ఉంది. ఇక శబరి బ్లాక్‌లోని 3 ఎకరాలు, పటౌడీ హౌస్‌లోని 5.245 ఎకరాలు తెలంగాణకు కేటాయించేలా ప్రతిపాదించారు. ఏపీకి కేటాయించిన దాడులు ఉన్న ప్రాంతాన్ని స్వాధీనం చేసుకోలేని పక్షంలో సమానమైన భూమిని శబరి బ్లాక్ లేదా పటౌడీ హౌస్ భూమి నుంచి కేటాయించాలనేది ఏపీ విధించిన కండిషన్. ఈ ప్రతిపాదనలపై రెండు రాష్ట్రాలు అంగీకరించాయని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా రెండు ప్రభుత్వాల ప్రతిపాదన, స్పందనలను ఆయా రాష్ట్రాలకు ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల వేళ కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. షెడ్యూల్ 9లో వున్న ప్రభుత్వ కంపెనీలు, కార్పొరేషన్ల విభజన, షెడ్యూల్ 10లో వున్న రాష్ట్ర స్థాయి సంస్థల విభజన, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ విభజన, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఏ పీ హెవీ మిషనరీ యింజనీరింగ్ లిమిటెడ్ విభజన, నగదు, బ్యాంకు బ్యాలెన్సుల విభజన, తెలంగాణా పౌర సరఫరాల కార్పొరేష న్ నుంచి పౌర సరఫరాలకు రావాల నగదు క్రెడిట్ బకాయిలు, విద్యుత్ బకాయిల అంశంమొదలైన సమస్యలను పరిష్కరించాల్సి ఉంది.రాష్ట్ర విభజన తర్వాత కూడా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం హైదరాబాద్‌లోని రాజ్‌భవన్, హైకోర్టు భవనం, లోకాయుక్త, ఎస్‌హెచ్‌ఆర్‌సీ వంటి భవనాలను వినియోగించుకున్నందున ఆ రాష్ట్రం నుంచి వడ్డీతో కలిపి మొత్తం రూ.408 కోట్లు కావాలని కోరుతోంది. ఇలా లెక్కేసుకుంటూ పోతే టోటల్‌గా ఏపీ 17 వేల కోట్ల బాకీ వుందని తెలంగాణా ప్రభుత్వం చెబుతోంది.మరో వైపు విద్యుత్ బకాయిలకు సంబంధించి తెలంగాణా నుంచి ఏపీకి 6 వేల కోట్ల రూపాయలు రావాలని ఏపీ అంటోంది. రాష్ట్ర పునర్విభజ’న చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో సంస్థ’ల విభజన’ను పూర్తి చేయాలని, పదో షెడ్యూల్ పరిధిలోని సంస్థ వివాదాన్ని పృష్కరించాల’ని, ఆంధ్రాలోని ఉ మ్మడి రాష్ట్ర భవన్ విభజట్టనని సాఫీగా పూర్తి చేయాలని, చట్టం తొమ్మిదో షెడ్యూల్‌లో సంస్థల విభజనను పూర్తి చేయాలని దృష్టిసారించాల ని కేంద్ర హెూం శాఖ మంత్రికి ఏపీ ముఖ్య మంత్రి విజ్ఞప్తి చేశారు.

# పార్టీ జాతీయ అధ్యక్షుడిగా జేపీ నడ్డా కొనసాగింపు..

హైదరాబాద్,సార్వత్రికల ఎన్నికల వేళ బీజేపీ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీ కాలాన్ని పొడిగించింది. కాషాయ పార్టీ కార్యవర్గ సమావేశాల్లో ఈ నిర్ణయం తీసుకుంది. ఈ ఏడాది జూన్ వరకు జేపీ నడ్డా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా కొనసాగనున్నారు. అంటే సార్వత్రిక ఎన్నికల ముగిసే వరకు ఆయనే పార్టీ బాధ్యతలు మోయనున్నారు.జేపీ నడ్డా నాయకత్వంలో వివిధ రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించిందని ఇటీవల కేంద్ర హెూంమంత్రి అమిత్ షా కీలక వ్యాఖ్యలు చేశారు. ఆయనే అధ్యక్షుడిగా కొనసాగుతారనే హింట్ ఇచ్చారు. ఇప్పుడు బీజేపీ కార్యవర్గం ఆయననే కొనసాగించాలని నిర్ణయించింది. జేపీ నడ్డా విజయోత్సాహాన్ని కొనసాగించేందుకు అధ్యక్ష పదవీ కాలాన్ని పొడిగించాలని సన్నాహాలు జరుగుతున్నాయని అమిత్ షా ఆ సమయంలో తెలిపారు. తాజాగా కాషాయ పార్టీ జాతీయ కార్యవర్గం ఈ నిర్ణయానికి ఆమోద ముద్ర వేసింది.జేపీ నడ్డాకు నిర్ణయాలు తీసుకునే స్వేచ్ఛను బీజేపీ కార్యవర్గం కల్పించింది. పార్టీ పార్లమెంటరీ బోర్డు ఆమోదంతో వ్యక్తిగతంగానూ నిర్ణయాలు తీసుకునే అధికారం ఇచ్చింది. 2019 వరకు పార్టీ అధ్యక్షుడిగా అమిత్ షా బాధ్యతలు నిర్వహించారు. ఆ తర్వాత నుంచి జేపీ నడ్డా బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టారు. అప్పటి నుంచి ఆయనే కాషాయ పార్టీ చీఫ్ గా కొనసాగుతున్నారు.ఢిల్లీలో పార్టీ జాతీయ కార్యవర్గ సమావేశాలు



జరుగుతున్నాయి. బీజేపీ సీనియర్ నేతలు ఈ సమావేశాల్లో పాల్గొన్నారు. మరో రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ పావులు కదుపుతోంది. లోక్‌సభ ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేజిక్కించు కోవాలని వ్యూహ రచన చేస్తోంది.2019 ఎన్నికల్లో బీజేపీ ఓడిపోయిన 161 నియోజకవర్గాలపై ప్రత్యేక దృష్టి పెట్టింది. వాటిలో 67 స్థానాల్లో ఎలాగైనా సరే విజయం సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈసారి బీజేపీ 370 సీట్లు సాధిస్తుందని జేపీ నడ్డా ధీమా వ్యక్తంచేశారు. అలాగే ఎన్డీఏకు 400 సీట్లకుపైగా వస్తాయని నమ్మకంగా ఉన్నారు.

Printed, Published and Owned by UPPUGALLA SANTHOSH KUMAR H.NO. 10-19/286/1, RAVINDRA NAGAR COLONY, NAGARAM VILLAGE, KEESERA MANDAL, DIST.RANGA REDDY, PIN -500083, TELANGANA, Printed at SRI SAI GRAPHICS 9-52/3, ROAD NO.8, S.V.NAGAR, NAGARAM KEESARA, DIST. RANGA REDDY, PIN -500083, TELANGANA . RNI No : TELTEL/2015/66279 Editor : UPPUGALLA SANTHOSH KUMAR Cell : +918247019090. Email : agranetha@gmail.com